# విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 138 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi మంగళవారం 2 జూన్ 2026 • పేజీలు : 8 • వెల 2/-


## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

### కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల



**న్యూఢిల్లీ,జూన్1 (చట్టం) న్యూస్ ::** సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమిం చినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు,ప్రస్తుత

మిగతా 2వ పేజీలో..

## ముమ్మందు వర్షాభావ పరిస్థితులు

### నీటిని పొదుపుగా వాడుకోవాలన్న మంత్రి



**రాజమహేంద్రవరం,జూన్1(చట్టం) న్యూస్ : :** వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ముందుగానే నాట్లు వేసుకొని పంటలను రక్షించుకోవాలని రైతులకు మంత్రి కందుల దుర్గేశ్ సూచించారు. ముందస్తు నీటి విడుదలతో త్వరగా పంట చేతికి వస్తోందని, దీంతో నష్టాల బారి నుంచి రైతు గట్టెక్కవచ్చాన్నారు. నీటిని పొదుపుగా వాడుకుని పంటలను కాపాడుకోవాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజ్ నుంచి ఖరీఫ్ సీజన్ సాగునీటిని విడుదల చేసినందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు

మిగతా 2వ పేజీలో..

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

### ఆమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం

**వాషింగ్టన్,జూన్1(చట్టం) న్యూస్ : :** శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి

మిగతా 2వ పేజీలో..



## పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం

- పేదరికం లేని సమాజమే తన లక్ష్యం
- తునిలో పెన్షన్లు పంపిణీలో సిఎం చంద్రబాబు

**కాకినాడ,జూన్1 (చట్టం) న్యూస్ ::** పేదవాడి ఇంటికెళ్లి పెన్షన్ ఇస్తే.. ఆ ఆనందమే వేరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అందుకే బటన్ నొక్కడానికి ఇష్టపడట్లేదని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం చూడాలనేది తమ ప్రభుత్వ కల అని ఉద్ఘాటించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో సీఎం సోమవారం పర్యటించారు. తుని నియోజకవర్గం, చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పెన్షన్ల ద్వారా 62.34 లక్షల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోతే రద్దుచేశారని తెలిపారు. ఒక్కో కుటుంబానికి 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అసెంబ్లీలో మహిళలకు 33 శాతం సీట్లు ఇచ్చి రాజకీయంగా ఎదిగేలా చేస్తామని వ్యాఖ్యానించారు. రైతుల ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ ధరలు పెరిగినా మహిళలకు



ఉచిత సిలిండర్లు సరఫరా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలవద్దని తాను, పవన్ కల్యాణ్ కలిశామని ప్రస్తావించారు. మూడు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లామని..

మిగతా 2వ పేజీలో..

## వైఎస్ విగ్రహ ధ్వంసం గొడ్డలి పార్టీ కుట్ర

- ఆపార్టీ కార్యకర్తతో చేయించి, కూటమిపై నెట్టే యత్నం
- నంద్యాల ఘటనపై మంత్రి అనగాని ఘాటు విమర్శలు

**అమరావతి,జూన్1 :** నంద్యాలలో వైఎస్ విగ్రహం విధ్వంసం ఘటనపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. నంద్యాలలో వైఎస్ విగ్రహం తలకాయను గొడ్డలి పార్టీ కార్యకర్త జంబులయ్యతో తీయించి.. దాన్ని టీడీపీ మీద నెట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జంబులయ్య భార్యకు

మిగతా 2వ పేజీలో..



## పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

### నేటి నవనిర్మాణ సభకు అనుమతి నిరాకరణ

**హైదరాబాద్,జూన్1 (చట్టం) న్యూస్ ::** జనసేనాని,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలంగాణ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన జనసేన నవనిర్మాణ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా జనసేన

మిగతా 2వ పేజీలో..



## పెన్షన్ల కోసం రూ.65,886.57 కోట్లు విడుదల

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి
- సత్యవరంలో పెన్షన్లు పంపిణీ చేసిన హోంమంత్రి



**విజయనగరం/అనకాపల్లి,జూన్1 (చట్టం) న్యూస్ ::** ఏపీ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలం గింజేరులో కూటమి నాయకులతో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 62,34,445 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ నెలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు

మిగతా 2వ పేజీలో..

## విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

- సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను కోరిన లోకేశ్
- ముంబైలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో లోకేష్ భేటీ

**ముంబై,జూన్1 (చట్టం) న్యూస్ ::** విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలత కలిగి ఉందని ఆయనకు మంత్రి లోకేష్ వివరించారు. అలాగే డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఏఐ, డేటా హైపర్ స్కేల్ హబ్‌గా విశాఖ నగరం ఆవిర్భవిస్తోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ తదితర ప్రధాన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ సోదాహరణగా వివరించారు.



విశాఖపట్నం నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎయిర్ ట్రంక్ సీఈవోకు లోకేష్ స్పష్టం చేశారు. మల్టీ - గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై తాము దృష్టి సారించామన్నారు. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని రాబిన్ ఖుదాకు లోకేష్ చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా తమ వద్ద సిద్ధమవుతున్నాయని చెప్పారు. ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలిసారి

మిగతా 2వ పేజీలో..

## కొనసాగుతున్న ఎండల తీవ్రత

### పలు జిల్లాల్లో గతేడాది కన్నా మిన్నగా ఉష్ణోగ్రతలు




**హైదరాబాద్,జూన్1 (చట్టం) న్యూస్ ::** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రుతపవనాలు జాడ ఇంకాలేదు. ఈ క్రమంలో అనేక జిల్లాల్లో ఎండల తీవ్రత పెరిగింది. నిరుటితో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. 22 జిల్లాల్లో

మిగతా 2వ పేజీలో..

## వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్ధరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్1(చట్టం) న్యూస్ ::** వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్

మిగతా 2వ పేజీలో..



## ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే
- ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
- పవన్ కళ్యాణ్‌కు టిఆర్ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక



**హైదరాబాద్,జూన్1 :(చట్టం) న్యూస్ :** ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ

మిగతా 2వ పేజీలో..

# మున్ముందు వర్షాభావ పరిస్థితులు

**మొదటి పేజి తరువాయి..**

కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. రైతుల సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే గోదావరి డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతులకు మరో రూ.13 కోట్లు విడుదల చేసి, సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వెల్లడించారు. రైతు బాగుంటే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందనే సిద్ధాంతంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. బ్యారేజ్ మరమ్మతులు, కాలువల పునరుద్ధరణ పనులు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమన్నారు. కాటన్ బ్యారేజ్‌లో 117 గేట్లను కొత్తవిగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తగ్గించి రైతులకు మేలు చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఇదిలావుంటే దుక్కి దున్నడం నుంచి పంట విక్రయం వరకు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుతున్న అన్నదాతలకు ఆదాయం అంతంతమాత్రంగానే వస్తోంది. సాగులో తెగుళ్లు, వడగళ్ల వానలు నష్టం మిగల్చగా వరి కోతలతో రైతులకు ఆర్థిక మోత పడుతోంది. ధాన్యాన్ని కల్లాల కు, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, ఇళ్లలోకి తరలించడానికి రవాణా ఛార్జీలు సైతం తడిసి మోపెడవుతున్నాయి. ఇంధనం ధరల హెచ్చు తగ్గులను సాకుగా చూపుతూ యంత్రాలు, ట్రాక్టర్ల యజమానులు అద్దె ధరలను పెంచేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. రబీలో ఎకరానికి పెట్టుబడిగా రూ.40 నుంచి రూ.45 వేలు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారు.

# పశ్చమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**మొదటి పేజి తరువాయి..**

చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ÷టైర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్‌ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్‌గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు. గడా 380, హెచ్‌వై-2 సిల్క్‌వార్మ్‌ను ఇరాన్ ఇక్కడ సిద్ధంగా ఉంచింది. ఇక బాలిస్టిక్ క్షిపణుల్లో 800 కిలోమీటర్ల రేంజ్ ఉన్న ఖియామ్-1, ఖైబర్ షెకన్, ఘద్ర, ఎమాద్ మిసైల్స్‌ను భద్రపర్చింది. వీటితోపాటు వేగంగా దాడి చేసే స్పీడ్‌బోట్స్, తీరప్రాంత క్షిపణి బ్యాటరీలు కూడా ఉన్నాయి.

# సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

**మొదటి పేజి తరువాయి..**

మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ , జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత దిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరున్‌జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.

# కొనసాగుతున్న ఎండల తీవ్రత

**మొదటి పేజి తరువాయి..**

40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 45.4 డిగ్రీలు నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి ప్రతాపంతో నిప్పుల కుంపటిగా ఉన్న రాష్ట్రం ఒక్కసారిగా వాతావరణం సాయంత్రం మారింది. ఆదిలాబాద్ జిల్లా రైతులు మార్కెట్ యార్డులో పోసిన జొన్నలు తడిసి ముద్దయ్యాయి. మంచిర్యాల జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు పదిరోజుల్లో ప్రవేశించనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రుతుపవనాలు జూన్ 10 నుంచి 12 తేదీల మధ్య రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నది. వచ్చే నాలుగైదు రోజుల్లో కేరళతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాలు రుతుపవనాల ప్రవేశానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వెల్లడించింది. వచ్చే నాలుగు రోజులు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు.

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

**మొదటి పేజి తరువాయి..**

ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు. టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

**మొదటి పేజి తరువాయి..**

రాబిన్ ఖుదాతో మంత్రి లోకేష్ తొలిసారి సమావేశమయ్యారు. ఆ తర్వాత భారత్‌లో విస్తరణ కోసం ఎయిర్ ట్రంక్ సంస్థ బృందం పలుమార్లు ఏపీ ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది. భారత్‌లో ఒక ఎ÷-లాట్ ఫాం ఏర్పాటు చేసిన తర్వాత విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. మరో వైపు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎయిర్ ట్రంక్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. ముంబయి, చెన్నై, హైదరాబాద్‌లలో ఆ సంస్థ ప్రాజెక్టులు కలిగి ఉన్నాయి. ఇదిలావుంటే ముంబై పర్యటనలో సిఎం ఫడనవీస్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. ఎపి అభివృద్ధి, వివిధ కంపెనీల ఏర్పాటుపై చర్చించారు.

# వర్షాభావంపై రైతులకు అవగాహన

**మొదటి పేజి తరువాయి..**

ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

# వైఎస్ విగ్రహ ధ్వంసం గొడ్డలి పార్టీ కుట్ర

**మొదటి పేజి తరువాయి..**

మెప్మాలో గత ప్రభుత్వంలో ఉద్యోగం ఇచ్చారని... నాటి వైసీపీ ఎమ్మెల్యేనే ఆ ఉద్యోగం ఇప్పించారని తెలిపారు. మనుషుల తలకాయలే తీసిన గొడ్డలి పార్టీ నేతలకు.. విగ్రహాల తలలు తీయడం ఓ లెక్క కాదన్నారు. విగ్రహం తలకాయను గొడ్డలి పార్టీ నేతలే తీయించడం.. మళ్లీ ధర్నాలు చేయడం ఆ పార్టీకే చెల్లిందంటూ దుయ్యబట్టారు. శవం, సింపతీ, స్టాట్యూ అనేది గొడ్డలి పార్టీ విధానమంటూ వ్యాఖ్యానించారు. వైఎస్ మరణంతో రాష్ట్ర వ్యాప్తంగా విగ్రహాలు పెట్టి రాజకీయం చేశారని.. ఇప్పుడు అదే విగ్రహాలను విధ్వంసం చేసి రాజకీయం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. గతంలోనూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి తెలుగుదేశం పార్టీపై నెపం నెట్టే ప్రయత్నం చేశారన్నారు. నంద్యాలలో వైఎస్ విగ్రహం విషయంలో కుట్రలు బయటపడ్డాయి కాబట్టి... సాక్షిలో పెద్దగా కవరేజ్ ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని గొడ్డలి పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తుంటే.. డీఎస్సీలో తప్పిదాలు జరిగాయని ఆరోపణలు గుప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి వ్యవహారాలు బయటపడుతుండడంతో డైవర్షన్ రాజకీయాలకు పాల్పడే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఏడాది క్రితం జరిగిన డీఎస్సీ నిర్వహణకు సంబంధించి ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు పన్నడం, అసత్య ప్రచారం చేయడం గొడ్డలి పార్టీ డీఎన్ఏలోనే ఉందంటూ వ్యాఖ్యానించారు. జెన్-జీ, జెన్-అల్ఫా భవితకు అవసరమైన అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని అనగాని తెలిపారు. ఎన్నో పెట్టుబడులు వస్తున్నాయని... ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖచిత్రం మారుతోందని.. దీన్ని చూసి గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందని విమర్శించారు. రాష్ట్రం అగ్రస్థానంలోకి వెళ్తున్నప్పుడు... అనిశ్చితి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ల్యాండ్ స్కాం.. లిక్కర్ స్కాంలు బయటకొస్తుంటే గొడ్డలి పార్టీలో వణుకు పుడుతోందన్నారు. తానిచ్చే బిర్యానికి కార్యకర్తలు ఎదురు చూస్తూ ఉండాలనే ఆలోచన గొడ్డలి పార్టీ నాయకుడిదంటూ దుయ్యబట్టారు. ప్రజలు చక్కటి ఉపాధి, ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుని మెరుగైన జీవితాన్ని పొందాలనేది తమ నాయకుడి ఆలోచన అని తెలిపారు. ఓ డీఎస్సీని అద్భుతంగా నిర్వహించి.. మళ్లీ ఇంకో డీఎస్సీని నిర్వహించు కునేందుకు సిద్ధమవుతుంటే.. కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. యువకులు నిర్వీర్యమైపోవాలనేది గొడ్డలి పార్టీ ఆలోచన అని.. యువతకు ఉద్యోగాలు కల్పించాలనేది కూటమి సంకల్పమని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- **తెలంగాణా రాష్ట్ర ప్రజల స్వప్నం సాకారం చేసిన కేసీఆర్ గారి నాయకత్వాన్ని గుర్తించే రోజు**
- **మహ్మద్ ఆజ్జా మాజీ మండల కో-సభ్యుడు బోయినిపల్లి**




**బోయిన్ పల్లి మండలం / జూన్ 1 ,(చట్టం బ్యూరో) :** జూన్ 2 ఒక చారిత్రాత్మకమైన రోజు. తెలంగాణ ప్రజల కలలు సాకారం అయిన రోజు. దశాబ్దాల పోరాటానికి ఫలితంగా ఓ రాష్ట్రంగా మన గడ్డ తిరిగి జన్మించిన రోజు. ఈ గడ్డ మీద పుట్టిన ప్రతి ఒక్కరూ గర్వపడే రోజు ఇది. ఎందుకంటే ఇది ప్రజల అస్థిత్వ పోరాటానికి, ఉద్యమకారుల త్యాగానికి, తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు నిబద్ధతకు ప్రతీక. కెసిఆర్ ఒక నాయకుడే కాదు, ఒక ఉద్యమమే. తెలంగాణ ప్రజల అగాధాన్ని తన గుండెతో వినగలిగిన నేత. "తెలంగాణ వస్తుంది" అనే నినాదాన్ని ఒక యథార్థంగా మార్చిన దృఢసంకల్పుడు. రాత్రింబవళ్ళు ప్రజల మధ్య ఉండి, వారి బాధలను నెమ్మదిగా శోధించిన నాయకుడు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత, కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళ్లింది. మిషన్ భగీరథ ఇంటింటికీ తాగునీరు. రైతు బంధు, రైతు భీమా, అన్నదాతకు భరోసా. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సామాజిక న్యాయం. టిఎస్ - ఐపాస్, ఫార్మా సిటీ, ఐటీ గ్రోత్, సమకాలీన ఆర్థిక పునర్నిర్మాణం. కేవలం ఆవిర్భావ దినోత్సవం కాదు ఇది ఆశల పండుగ. ఇది ప్రజల మనోభావాలకు నిలువెత్తు ఉదాహరణ. ఇది నాయకత్వాన్ని గుర్తించే సందర్భం. మన లక్ష్యం వెలుగులు నింపిన తెలంగాణ భవిష్యత్తు. అది కేసీఆర్ నాయకత్వంలో,ప్రజల భాగస్వామ్యంతోనే అది సాధ్యం. మనం అందరం ఈ రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములమే.

# రన్ ఫర్ డ్రీమ్స్....సూఫియా సుఫీ





**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం జూన్ 1 చట్టం ప్రతినిధి :** స్థానిక ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి సమీపంలో ఉన్న డాక్టర్ ఆర్.వి.ఆర్. యన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 5 గెన్నిస్ వరల్డ్ రికార్డుల గ్రహీత శ్రీమతి సూఫియా సుఫీ గారితో జూన్ 1వ తేదీ 2026న 2కె మారతాన్ నిర్వహించినట్లు యూనివర్సిటీ యాజమాన్యం తెలియజేసారు. శ్రీమతి సూఫియా సుఫి గారు వారి యొక్క అనుభవాలు, ఎదుర్కొన్న ఒడుదుడుకులను విద్యార్థినీ విద్యార్థులతో పంచుకున్నారు. నేటి విద్యార్థులు స్మార్ట్ఫోన్ వినియోగంతో ఎక్కువ కాలాన్ని వృధాచేస్తూ, శారీరక, మానసిక ధృడత్వాన్ని కోల్పోతున్నారని, దీని వలన తమలో ఉన్న క్రీడాస్ఫూర్తి నశించి భారతదేశ క్రీడారంగాన్ని ప్రపంచ దేశ పోటీలతో ధీటుగా విద్యార్థులు ఎదగలేక పోవుచున్నారని, గ్రహించి ఇటువంటి మోటివేషన్ తరగతులను నిర్వహిస్తున్నాని వ్యాఖ్యానించారు. ప్రతి యొక్క విద్యార్థి క్రీడలపై మక్కువను పెంచుకొని వారి దినచర్యలో దానిని భాగంచేసుకోవాలని, దీనివలన విద్యార్థులలో శారీరక ధారుడ్యంతో పాటు, మానసిక ఒత్తుడులను తగ్గిస్తుందని సూచించారు.

డాక్టర్ ఆర్.వి.ఆర్. యన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, ఛాన్సర్ డా॥ ఆర్ట్. వెంకట్రావు గారు, వైస్ ఛాన్సలర్ డా॥ కె.ఆర్.యస్. సాంబశివరావుగారు, ప్రో వైస్ ఛాన్సలర్ 2 డా. సి. నాగభాస్కర్ మరియు యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ ఈ. శ్రీనివాస్ గారు మరియు ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శ్రీమతి సయ్యద్ అషరత్ పర్వీనాగారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

# పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

**మొదటి పేజి తరువాయి..**

సభకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కోర్టును ఆశ్రయించారు జనసేన నేతలు. నవనిర్మాణ సభకు కోర్టులో అనుమతి లభిస్తుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంపై పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుంది.. అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, సమావేశం అనుమతి కోసం కోర్టును ఆశ్రయించామని చెప్పారు. అయితే.. జనసేన సభను అటు అధికార కాంగ్రెస్, విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జనసేన సభను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. పవన్ కళ్యాణ్ కు స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు టీఆర్ఎస్ చీఫ్ కవిత. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని అన్నారు కవిత. టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నామని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు కవిత. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు కవిత. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం

**మొదటి పేజి తరువాయి..**

మూడు పార్టీలు కలిసింది ఈ జూన్‌లోనే అని చెప్పారు. జూన్ నెలకో ప్రత్యేకత ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తుని తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని తెలిపారు. దుర్మార్గులతో యుద్ధం చేయాల్సి వస్తోందని అన్నారు. కత్తులు, కటారాలు తీసుకొచ్చినా ఫర్వాలేదు.. ఇక్కడ తాను ఉన్నానని తెలిపారు. రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. నంద్యాలలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైసీపీ నేతలే ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఆ నెపాన్ని టీడీపీపై నెట్టాలని చూశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పెన్షన్ల కోసం రూ.65,886.57 కోట్లు విడుదల

**మొదటి పేజి తరువాయి..**

రూ.2728 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు చెప్పారు. కొత్తగా జూన్ నుంచి 5606 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఈ లబ్దిదారులకు ప్రత్యేకంగా రూ.2.24 కోట్లు విడుదల చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పెన్షన్ల కోసం రికార్డు స్థాయిలో రూ.65,886.57 కోట్లు విడుదల చేశామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రితో పాటు పెన్షన్ల పంపిణీలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకురాలు బగ్గు అర్చన పాల్గొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. సోమవారం ఉదయం సత్యవరం గ్రామానికి చేరుకున్న హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. సత్యవరం గ్రామంలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అనిత పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. శ్రీరాంపురం గ్రామంలో బొడ్డపాటి వీరాస్వామి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అనంతరం ఇటీవల కాలంలో అకాల వర్షాలకు మరణించిన అరట్లకోట గ్రామానికి చెందిన ఎరకయ్య, శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు కుట్ర

**బీఆర్ఎస్ పై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు అయిన తర్వాత తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతోందంటూ బీఆర్ఎస్ పార్టీపై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తెలంగాణలో సభ పెట్టుకో వచ్చన్నారు. అయితే తెలంగాణను కించపరిస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. చెట్టాపట్టాలు వేసుకున్నారని గుర్తు చేశారు. అలాంటి కేసీఆర్ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ వ్యతిరేకులను ఓడించేందుకు కేసీఆర్ అన్ని విధాల సహాయం చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో తెలంగాణలో కూటమి పోటీ చేసిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి వచ్చినా ఇంకెవరు వచ్చినా తెలంగాణలో వచ్చేది తమ ప్రభుత్వమే అని ఆయన జోస్యం చెప్పారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయ లేదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. అలాంటి వాళ్లు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతల తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎండగట్టారు.

# టిడిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి స్మరణ, మానుకొని ప్రజల బాగోగులపై దృష్టి పెట్టండి...

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు నార్పల సత్యనారాయణ రెడ్డి..**



**నార్పల జూన్ 1, (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విమర్శలు వ్యక్తిగత విమర్శలు, హనన మానుకొని పాలన పై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఏ మాత్రం అమలు చేశాము అని ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణిశ్రీ గారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదిన రోజున ఆయన పేరు మీద మహానాడు అంటూ కార్యక్రమం నిర్వహించి తారక రామారావు గారి గురించి మాట్లాడటం విస్మరించారన్నారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేరు స్మరణ, చేస్తూ జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగత హనన కు పాల్పడుతూ టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు మెప్పు పొందాలని పార్టీ వ్యవస్థాపకునిని స్మరించడమే మరిచి పోయారన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు ఒక్కరికి అయిన నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇన్ పుట్ సబ్సిడి ఎంతమంది రైతులకు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఏ ఒక్క రైతుకు న్యాయం చేయలేదన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి మరి దయనీయంగా మారిందన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ రాక చాలామంది పిల్లలు చదువు మానేస్తున్నారని, నిరుద్యోగులకు ఎటువంటి నోటిఫికేషన్ లు ఇవ్వలేదన్నారు.

ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని వైసిపి నాయకులను విమర్శలు చేస్తూ ప్రభుత్వ వైఫల్యాల గురించి,పథకాల గురించి రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు.

ఈ ప్రభుత్వ హయంలో రాష్ట్రం లో మద్యం ఏరులు అయి పారుతోంది అని యువత గంజాయికి బానిస అయి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు.

అనంత వెంకటరామిరెడ్డి గారు ఎంపీగాను,డాక్టర్ సాకే శైలజనాథ్ సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రి గా చేసిన అభివృద్ధి పనుల గురించి మీ దగ్గర ఉన్న అధికారులను అడిగితే తెలుస్తుందన్నారు.

దేశంలోనే ఎంతోమంది నిరుపేద కూలీలకు జీవనోపాధిగా మారి ప్రతిష్టాత్మకంగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని నార్పల మండలం లోని బండ్లపల్లి గ్రామంలో దేశ ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదుగా పథకాన్ని ఎవరి హయాంలో ప్రారంభించారో తెలుసుకోవాలన్నారు.

అనంతపురం పార్లమెంటు పరిధిలోను సింగనమల నియోజకవర్గంలో అనంత వెంకట్రామిరెడ్డి గారు , శైలజానాథ్ గారు ఏమీ అభివృద్ధి చేశారు అని ప్రశ్నించే ఈ పాలకులకు తెలియదా అని అన్నారు.

నియోజకవర్గం లో మీరు పర్యటించే సమయంలో మా నాయకులు చేసిన అభివృధి మీకు స్పష్టంగా కనిపించలేదా అని అన్నారు.

మీరు నివాసముండే అనంతపురానికి మణిహారంగా ఉండే టవర్ క్లాక్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించింది ఎవరో మీకు తెలియద అని అన్నారు.

మీరు ఎవరు ఎన్ని చెప్పినా మా నాయకుడు చేసిన అభివృద్ధి స్పష్టంగా ప్రజలకు కనిపిస్తోందన్నారు. నందమూరి తారక రామారావుకు భారతరత్న రాకుండా ఎవరు అడ్డుకుంటున్నారు అన్నది జగమెరిగిన సత్యం అది అందరికీ తెలిసిందేనన్నారు.

నార్పల మండలం లోని చాలా గ్రామాల్లో రోడ్లులు అధ్వానగా ఉన్నాయని . రాష్ట్ర ప్రసిద్ధి చెందిన గూగూడు లో భక్తుల కోసం ఏవైనా శాశ్వత పనులు చేశారా అన్నారు.

14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా చేసిన చంద్రబాబు 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే ఆయన తన హయాంలో రాష్ట్ర ప్రజలకు రైతులకు ఏమి చేశాడో చెప్పడం మానుకొని గత ప్రభుత్వాలపై ఆరోపణలు చేయడం హాస్యస్పదమన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో పాలనలో నూతనత్వం తీసుకొచ్చి సచివాలయ వ్యవస్థ ద్వారా లక్ష మందికి పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

ప్రస్తుత పాలకులు జగన్మోహన్ రెడ్డి పథకాలను పేర్లు మార్చి కొనసాగిస్తున్నారే కానీ సొంతంగా చెప్పుకోవడానికి ఒక పథకం అంటూ లేదన్నారు.

నియోజకవర్గం లో ఏ మండలంలో ఎవరి పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధం అని బుక్కరాయ సముద్రం జడ్పిటిసి సభ్యుడు భాస్కర్ సవాల్ విసిరారు.

కూటమి ప్రభుత్వం మట్టి అక్రమ రవాణా, మద్యం బెల్టు దుకాణాలు ఏర్పాటులో మాత్రమే అభివృధి సాధించారన్నారు.

శైలజానాథ్ పార్టీ మారారు అంటున్న వీరు ముందు మీ అధినేత ఏ పార్టీ నుండి ఏ పార్టీ లోకి వచ్చారో తెలుసుకోవాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగేశ్వరరావు మండల, కన్వీనర్ ఖాదర్ వలి ఖాన్గజూషి భాస్కర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు ఓబిరెడ్డి, ఎంపీటీసీ శంకర్ యాదవ్, Sc సెల్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రభుదాస్, నాయకులు యుగంధర్, రామకృష్ణరెడ్డి, సుంకిరెడ్డి,మన్నీల శివయ్య , నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# యువతలో దేశభక్తి పెరగాలి...





- **సమాజం పట్ల మంచి అవగాహనతో ఎదగాలి...**
- **సైన్యంలో ఉద్యోగాలు సాధించిన వారికి భాస్కరసేవాసమితి ఆధ్వర్యంలో సన్మానం...**
- **కురవి ఎస్ఐ సతీష్**
- **టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 1,(చట్టం న్యూస్) :** యువతలో దేశభక్తి పెరగాలని, క్రమశిక్షణతో జీవితాన్ని నిర్మించుకోవాలని, సమాజం పట్ల మంచిఅవగాహనతో గుర్తింపు కలిగిన వ్యక్తులుగా ఎదగాలని కురవి ఎస్ఐ సతీష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ది సోల్జర్స్ డిఫెన్స్ ఇనిస్టిట్యూట్ లో శిక్షణ పొందిన తొమ్మిది మంది యువకులు భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక భాస్కరసేవాసమితి ఆధ్వర్యంలో వారికి సన్మాన కార్యక్రమాన్ని సోమవారం కురవిలో నిర్వహించారు.

భాస్కరసేవాసమితి వ్యవస్థాపకఅధ్యక్షులు, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ..సన్మాన కార్యక్రమంలో ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన ఉమేష్, నవీన్, అనిల్, లక్ష్మణ్, దిలీప్, ప్రవీణ్, శ్రీనాథ్, వీరభద్రం, రాఘవ లను ఘనంగా సన్మానించారు. కురవిలో ది సోల్జర్స్ డిఫెన్స్ ఇనిస్టిట్యూట్ ను ప్రారంభించిన కల్నల్ శ్రీనివాస్ రావు కు ఈ.. సందర్భంగా భాస్కరసేవాసమితి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ..తొమ్మిది మందే కాకుండా కురవి మైదానంలో శిక్షణ ఇస్తూ సుమారు వందమందికి పైగా.. ఆర్మీ, పోలీస్ విభాగాల్లో ఉద్యోగాలు రావడంలో అత్యంత కీలకపాత్ర పోషించిన ఫిజికల్ డైరెక్టర్, కోచ్ కర్ణం సింధువర్మ ను కూడా ఈ..సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం భాస్కరసేవాసమితి వ్యవస్థాపకఅధ్యక్షుడు, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశరక్షణ కోసం వీరజవానులుగా సైన్యంలోకి వెల్లడం అంటే దానిని మించిన అంశం మరొకటి లేదని.., ఇది గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. మీరు సైన్యంలో పనిచేస్తే మీ.. కుటుంబాలను, మీ.. భవిష్యత్ ను దేశం తన బాధ్యతగా పరిరక్షిస్తుందని, అంకితభావంతో శిక్షణ పూర్తి చేసుకుని, మీ.. తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి, మహబూబాబాద్ జిల్లాకు గొప్ప కీర్తిప్రతిష్టలు తేవాలని కోరారు. ప్రస్తుతం యువత వీరిని ఆదర్శంగా తీసుకుని తాము ఎంచుకున్న రంగంలో విజయాలు సాదించాలని, చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కురవి ఎస్ఐ సతీష్ ను బాస్కరసేవాసమితి పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ లక్ష్మీరాజునాయక్, కురవి ఆలయ మాజీచైర్మన్ బాదావత్ రాజునాయక్, భాస్కరసేవాసమితి సలహాదారు కొంణతం విజయ్, సంగెం నాగరాజు, నవీన్, మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్, వార్డ్ సభ్యులు ప్రమోద్, శీను, ఏఎస్ఐ వెంకన్న, కానిస్టేబుల్ నిఖిల్ వర్మ, కాశీరాం, అనిత, ఆర్మీ జవాన్లు ప్రేమ్ కుమార్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- **తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వప్నం సహకారం చేసిన ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారుల నాయకత్వాన్ని గుర్తించే రోజు**
- **ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి**
- **కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**






**ఉమ్మడి కరీంనగర్ జిల్లా /జూన్ 1, (చట్టం బ్యూరో) :** జూన్ 2 ఒక చారిత్రాత్మకమైన రోజు తెలంగాణ ప్రజల కలలు సహకారమైన రోజు దశాబ్దాల ఉద్యమకారుల పోరాటానికి ఫలితంగా ఓ రాష్ట్రంగా మన గడ్డ తిరిగి జన్మించిన రోజు ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరు గర్వపడే రోజు ఇది అని తెలంగాణ ఉద్యమకారుడు బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ విలేకరులకు తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ఎంతోమంది అమరులు అయి వారి బలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఉద్భవించింది అని పేర్కొన్నారు. మహోన్నతమైన పోరాటంలో విద్యార్థులు యువత ప్రజలు ఎన్నో పోరాటాలు నిర్వహించి ఉవ్వెత్తున ఎగిసిపడే విధంగా ఢిల్లీ కోటకు బీటలు వారేలా నాటి తెలంగాణ ఉద్యమకారులు నాటి పార్టీలు ఎంతో గాను కృషి చేశాయని తెలిపారు. నాటి తెలంగాణ ఉద్యమకారుల త్యాగం పోరాటం ఫలితమే నేటి మహోన్నతమైన తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు. నాటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా ఎన్నో రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు ఆందోళనలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వంశీ ,రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెలపై బురదజల్లే ప్రయత్నాలు ఫలించవు నెహ్రూ నాయక్...



**హైదరాబాద్,01 జూన్ (చట్టం) :** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ సీనియర్ నాయకుడు ఈటెల రాజేందర్‌పై జరుగుతున్న అసత్య ప్రచారాలు, దుష్ప్రచారాలను రాష్ట్ర బీజేపీ నాయకులు డాక్టర్ నెహ్రూ నాయక్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కొందరు రాజకీయ ప్రత్యర్థులు కావాలనే ఈటెల రాజేందర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా డాక్టర్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ, చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్న వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. “సూర్యునిపై ఉమ్మాలనుకుంటే అది తిరిగి వారిపైనే పడుతుంది” అంటూ దుష్ప్రచారం చేస్తున్న వారికి హెచ్చరిక జారీ చేశారు. ఈటెల రాజేందర్ నీతి, నిజాయితీకి మారుపేరని, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడని కొనియాడారు. ఉద్యమ సమయంలో అనేక మంది ఉద్యమకారులకు సొంత ఖర్చులతో బెయిల్లు ఇప్పించడంతో పాటు, అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న వ్యక్తి ఈటెల రాజేందర్ అని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి హాని చేయని నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇకపై ఇలాంటి పిచ్చి రాతలు, దుష్ప్రచారాలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే ప్రజాక్షేత్రంలోనే తగిన సమాధానం చెబుతామని డాక్టర్ నెహ్రూ నాయక్ హెచ్చరించారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**బోయిన్ పల్లి మండలం / జూన్ 1,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంతో పాటు గుండన్నపల్లి, తడగొండ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారుల నూతన గృహాలను ప్రారంభించారు. గ్రామాల్లో లబ్ధిదారుల ఆనందోత్సాహాల మధ్య జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించడంతో పాటు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశం ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి గృహాలను పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ, డీఈలు, ఎంపీడీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అందడంతో తమ కుటుంబాలకు శాశ్వత నివాసం కలిగిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## తాళీపాక అన్నమాచార్య 617వ జయంతి సందర్బంగా ప్రతిభావంతులకు సన్మానం



**హైదరాబాద్, జూన్ :1, చట్టం :** ప్రతిభావంతులను సన్మానించుకో వడం మంచి సంప్రదాయమని డాక్టర్ ఎం.కె. రాములు, దైవజ్ఞన శర్మ,డాక్టర్,ఆర్, ప్రసన్న రాణి , కూచిపూడి , అన్నారు. నవ వసంతం కూచిపూడి కళానిలయం శ్రీ తాళీపాక అన్నమాచార్య 617వ, జయంతి సందర్భంగా, అవార్డ్స్, నవ వసంత కూచిపూడి ,కళా నిలయం ఆధ్వర్యంలో తెలంగాణ సరస్వతి పరిషత్, బొగ్గులకుంట, ఆబిడ్స్, కూచిపూడి గురువులు గూడెపు నర్సింగ్ రావు,శాస్త్రీయ, ఆధునిక నృత్యప్రదర్శనలు నిర్వ హించి చిన్నారులు, వివిధ రంగాలవారికి అన్నమయ్య అవార్డ్స్ సర్టిఫికెట్లు ,పురస్కారాల బహూకరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పురస్కారా లను బహూకరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నాట్యంలో శిక్షణ ఇప్పించా లని కోరారు. ,సత్యనారాయణ , వేము వందనం ,కూచిపూడి నాట్య గురువులు,గుడెపు, సాయి శ్రీ విశిష్ట రావు కళాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

## బిక్షం పార్దివదేహానికి నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ నాయకులు.

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎసల్ల బిక్షం ఆదివారం అనారోగ్యంతో మరణించగా బిక్షం పార్టీవదేహానికి నివాళులర్పించారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి,మర్రి రంగారావు.అనంతరం బిక్షం సతీమణి ఎసల్ల మల్లమ్మ కుమారులు ఎసల్ల వెంకన్న ఎసల్ల సత్యనారాయణ, ఎసల్ల మహేందర్లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించారు.ఈ పరామర్శలో వారి వెంట గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి,గొర్రె వెంకన్న,నాగేశ్వరాచారి, బండారు గోపినాథ్, సంకు శ్రీనివాస్ రెడ్డి, నూకల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రవైటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఆ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్‌ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి:

### వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు...




**నార్పల జూన్ 1, (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వెంకట్ వకుళ ఫౌండేషన్ క్రికెట్ ఛాంపియన్స్ కప్ వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడల పోటీలను ప్రోత్సహించాలన్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు పోటీలకు దూరమవుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ ఛాంపియన్స్ కప్ పెడుతూ ఈ క్రికెట్ ఛాంపియన్స్ కప్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు, రెండవ బహుమతిగా 25 వేల రూపాయలు అందజేస్తారన్నారు. ఎప్పుడు లేని విధంగా గత సంవత్సరం 70 టీమ్ లు నమోదు చేసుకోగా ఈ సంవత్సరం దాదాపు 87 క్రికెట్ టీములు నమోదు చేసుకోవడం చాలా గర్వకారణంగా ఉందని వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట్ నరసానాయుడు పేర్కొన్నారు.



# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ విషం

- హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?
- తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా
- బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్ధిపేట,జూన్1 :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ సభను గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు.

-------------------------

# ఈ హెచ్ ఎస్ పేరిట ఏకపక్ష కోతలు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన

### పి ఆర్ టి యు టి ఎస్ డిమాండ్



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ,జూన్ 1, చట్టం న్యూస్,:** ఉద్యోగుల పెండింగ్ డి.ఏలు, పి.ఆర్.సి. బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల అమలులో నెలల తరబడి జాప్యం చేస్తున్న ప్రభుత్వం, ఉద్యోగుల వేతనాల్లో కోతల విషయంలో మాత్రం అత్యంత వేగంగా వ్యవహరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ ఒకప్రకటనలో పేర్కొన్నారు.ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసమేనని పనిచేస్తుందని చెబుతూ.. ఉద్యోగులకు ఎలాంటి ముందస్తు సమాచారమివ్వకుండా మే నెల వేతనాల నుండి ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్) పేరిట కోతలు విధించడం సరైన విధానం కాదని వారు స్పష్టం చేశారు.

జూన్ 2కి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ హెచ్ ఎస్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించుకున్నప్పటికీ, ఆ పథకం అధికారికంగా ప్రారంభం కాకముందే మే నెల వేతనాల నుండి కోతలు విధించడం ఉద్యోగుల్లో తీవ్ర అనుమానాలను, సందేహాలను రేకెత్తిస్తోందని తెలిపారు.ఇప్పటికే ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ కార్డులు జారీ కాలేదు. పథకంలో భాగస్వామ్యమైన ఆసుపత్రుల పూర్తి జాబితా ప్రకటించలేదు. కార్పొరేట్ ఆసుపత్రులు బకాయిల చెల్లింపులపై ప్రభుత్వంపై ఇంతకుముందే అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. పథకానికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు కూడా విడుదల కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగుల వేతనాల నుండి కోతలు విధించడం సమంజసం కాదని పేర్కొన్నారు.ముఖ్యంగా జూనా ఉద్యోగులు, బదిలీల కారణంగా వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న రాజూశీబంవ ఝుంవం ఉద్యోగులు మరియు రెఫరల్ ఆసుపత్రుల విషయంలో కోతల విధానం ఎలా ఉంటుందనే అంశంపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే నిర్ణయాలను తీసుకునే ముందు ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు జరపడం, పూర్తి సమాచారాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. అయితే ఈ విషయంలో ఉద్యోగ సంఘాలను పూర్తిగా పక్కనపెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే ఈ హెచ్ ఎస్ కోతలను సమగ్ర వివరణ ఇచ్చేవరకు నిలిపివేయాలని, జూనా మరియు రాజూశీబంవ ఉద్యోగుల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని, ఉద్యోగుల వేతనాల నుండి ఇప్పటికే విధించిన కోతలను పునఃసమీక్షించాలని,పూర్తి స్థాయి విధివిధానాలు ప్రకటించిన తర్వాత మాత్రమే అమలు చర్యలు చేపట్టాలని ౹ా=ుఖ మరిపెడ మండల శాఖ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో ఘనంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### CMRF చెక్కులు అందజేసిన రూడా ఛైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి

**కోరుకొండ చట్టం :** కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో సోమవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రూడా ఛైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా నరసాపురం గ్రామానికి చెందిన గారబోయిన అప్పలస్వామి గారికి మంజూరైన రూ.12,000 విలువైన CMRF చెక్కును, అలాగే జంబుపట్నం గ్రామానికి చెందిన కట్ట ఈశ్వరి గారికి మంజూరైన రూ.2,50,000 విలువైన CMRF చెక్కును అందజేశారు. అనంతరం శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు, పెన్షన్లు నిరంతరంగా అందజేస్తోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, నిరుపేద కుటుంబాలకు పెన్షన్లు ఎంతో భరోసానిస్తున్నాయని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలన.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** కాట్రపల్లి గ్రామంలో పిఏసిఎస్ ధనసరి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మాజీ సీఈవో గోపాల మల్లారెడ్డి విజిట్ చేయడం జరిగింది.దీనికి కృతజ్ఞతగా మల్లారెడ్డి తో? ఉన్న 20 సంవత్సరాలు అనుబంధంతో హమాలీలు కృతజ్ఞతగా శాలువతో సన్మానించడం జరిగింది.ఇదే విధంగా నాపై ప్రేమతో ఉన్న అందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం కొనుగోలు కేంద్రంలో ముగించడం జరిగింది.సహకరించిన కలెక్టర్ కిసివిల్ సప్లై ఆఫీసర్లకు,ఏవోలక్న? కి సీఈఓ కు,వివిధ అధికారులకు రైతులకు,హమాలీలకు,ట్రాన్స్పోర్ట్ వారికి,ప్రజా ప్రతినిధులకుంచిన వారందరికీ కృతజ్ఞలు తెలుపుతూ.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెంటర్ ఇన్చార్జి జల్లే మహేష్,టాబు ఆపరేటర్ బానోతు అర్జున్, హమాలీలు కాలెపాక వంశీ,అయినాల శ్రీనివాసు, కొంచెం వెంకన్న,జాన్సన్, శీను,వీరు, యాకన్న,సూరయ్య పాల్గొన్నారు.

# రహదారిపై ప్రమాదాల నివారణకు ప్లాస్టిక్ డ్రమ్ముల ఏర్పాటు



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం జూన్ 1 చట్టం ప్రతినిధి : **ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు నూజివీడు** డీఎస్పీ శ్రీ కె వి వి ఎన్ వి ప్రసాద్ గారి యొక్క ఆదేశాలపై ఆగిరిపల్లి మండలం లో రోడ్డు ప్రమాదాల నివారణకు నెక్కలం గొల్లగూడెం గ్రామాల వద్ద ప్లాస్టిక్ డ్రమ్ముల ఏర్పాటు నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఐ వి నాగేంద్ర కుమార్ గారి ఆధ్వర్యంలో, ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ గారు తమ సిబ్బందితో కలిసి రహదారి ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా నెక్కలం గొల్లగూడెం గ్రామాల సమీపంలోని ప్రమాదకర మలుపులు మరియు కీలక ప్రాంతాల్లో ప్లాస్టిక్ ట్రాఫిక్ డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ గారు మాట్లా డుతూ, వాహన దారులు రహదారి నియమాలను తప్పని సరిగా పాటించాలని, అధిక వేగంతో వాహ నాలు నడపవద్దని, రహదారిపై సూచిక బోర్డులు మరియు హెచ్చరిక గుర్తులను గమనిస్తూ ప్రయాణిం చాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండి, ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది కలగకుండా డిప్పర్‌ను వినియోగించాలని తెలిపారు. నెక్కలం గొల్లగూడెం గ్రామాల మధ్య రహదారిపై గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్లాస్టిక్ డ్రమ్ముల ఏర్పాటు ద్వారా వాహనదారులకు ముందస్తు హెచ్చరికలు అందడంతో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం రహదారి భద్రతా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీస్ శాఖకు సహకరిం చాలని ఎస్ఐ కోరారు.

## బోయిన్ పల్లి మండల ప్రజలకు మర్ల పేట గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు

### మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి



**బోయిన్ పల్లి మండలం/ జూన్ 1,( చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండల ప్రజలకు, మర్ల పేట గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ,తెలంగాణ రాష్ట్రం పోరాటంలో కేసీఆర్ గొప్ప పోరాటాన్ని చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ తో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని ,తెలంగాణ ఉద్యమకారుల యొక్క పోరాటం మరువలేనిధి అని తెలిపారు. ఆయన వెంట పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముందు కోతలు... తర్వాత మార్గదర్శకాలా?

- టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ విమర్శ.
- విధి విధానాలు లేకుండా హెల్త్ కార్డు అమలులో ప్రభుత్వ హడావిడిపై మండిపాటు.
- సమ్మతి లేకుండానే 1.5% జీతం కోత ప్రజాస్వామ్య విరుద్ధం.
- సర్వీస్ బుక్ అప్‌లోడ్‌లోనూ అనవసర తొందరపాటు.
- ఉద్యోగస్తులైన భార్యాభర్తలకు మరియు సిపిఎస్ వారికి తీరని అన్యాయం.
- ఏ ఆసుపత్రులు? ఏ చికిత్సలు? ఖర్చుల పరిమితులు ఏమిటి?.
- ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపకుండా నిర్ణయాలు సమంజసం కాదు.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** ఉద్యోగ ఉపాధ్యాయుల నగదు రహిత ఆరోగ్య పథకం అమలుకు సంబంధించి పూర్తి స్థాయి మార్గదర్శకాలు,వీధి విధానాలు ప్రకటించకుండానే ఉపాధ్యాయులు,ఉద్యోగుల బేసిక్ పే నుండి 1.5 శాతం మొత్తాన్ని మినహాయించడం తీవ్ర అభ్యంతరకరం అని, సంఘాలతో చర్చించకుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా జీతాల్లో కోత విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ తీవ్రంగా విమర్శించారు.సోమవారం టి పి టి ఎఫ్ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ తొందరపాటు వైఖరికి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘ మండలశాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ సర్వీస్ రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటి కీలక ప్రక్రియలో కూడా ప్రభుత్వం తగిన సమయం ఇవ్వకుండా హడావుడి చేయడం వల్ల ఉపాధ్యాయులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్వీస్ బుక్‌లలోని వివరాలను సక్రమంగా పరిశీలించి, లోపాలు లేకుండా అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ,గడువుల పేరుతో ఒత్తిడి తీసుకురావడం వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వాపోయారు.ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తల విషయంలో ప్రీమియం చెల్లింపులను ఇద్దరి నుంచి మినహాయించారని అఅ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అలాగే ఇప్పటికే సీపీఎస్ విధానంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగ వర్గాలకు ఈ ఆరోగ్య శ్రీ లో అవకాశం ఇవ్వకుండా తీవ్ర అన్యాయానికి గురిచేస్తుందన్నారు.పథకం కింద ఏ ఆసుపత్రులు ఉన్నాయి ? ఏ వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుంది? చికిత్స ఖర్చుల గరిష్ట పరిమితి ఎంత? క్యాష్‌లెస్ విధానం ఎలా అమలవుతుంది? వంటి కీలక అంశాలపై ఇప్పటికీ స్పష్టత లేదని, కానీ ఉద్యోగుల నుంచి ముందుగానే డబ్బు వసూలు చేయడంపై చూపిన ఆసక్తి, వారికి పూర్తి సమాచారం అందించడంలో కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. సంఘాలతో సమగ్రంగా చర్చించడం ప్రభుత్వ బాధ్యత అని,క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, అమలులో ఉన్న లోపాలు,ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతే విధాన నిర్ణయాలు తీసుకోవాలి కానీ ప్రభుత్వం చర్చలకు తావు ఇవ్వకుండా ప్రజాస్వామ్య పాలన పై, పారదర్శకతపై అనుమానాలు తలెత్తేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు.

ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి తగిన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్. నర్సింహరాజు,సీనియర్ నాయకులు బందెల రాజు, జిల్లా కౌన్సిలర్ ముదుగిరి సదయ్య,ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్,కార్యదర్శులు జి.మోహన్ కృష్ణ, వీసం నర్సయ్య,బి.చందర్ ఆడిట్ సెల్ కన్వీనర్ జి.శ్రీనివాస్,రిటైర్డ్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి...

**చాగంటి వెంకటయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.**



**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు,జూన్ 01(చట్టం న్యూస్) :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తొర్రూరు మండల శాఖ ధర్మారపు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది. అనంతరం ఎంపీడీవో వెంకటేశ్వర్ల కి వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాల పైబడి పని చేస్తూ గ్రామాలలో మంచినీటి సరఫరా, వీధిలైట్లు,ట్రాక్టర్ నిర్వహణ డంపింగ్ యార్డ్ అనేక పనులలో నిమగ్నమై గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వాలు, పాలకులు మారిన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల తలరాత మారని పరిస్థితి ఉందని, ఇప్పటికీ కనీస వేతనాలు అమలుకు నోచుకోని దుర్భర పరిస్థితి ఉందని,ముఖ్యమంత్రి పంచాయతీ శాఖను రివ్యూ చేస్తూ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.వారికి యూనియన్ తరపున ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేకమంది చనిపోయిన పరిస్థితి ఉంది ఈ విధానం వల్ల ఉద్యోగ భద్రత కోల్పోయి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి కనీస వేతనాలు 26000గా నిర్ణయించి అమలు చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని రెండో పిఆర్సి లో పంచాయతీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని ఇందులో పనిచేస్తున్న కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని మరియు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మనెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని దహన ఖర్చులకు 30000 రూపాయలు చెల్లించాలని సౌకర్యాలు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది.రాబోయే కాలంలో గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున ఉద్యమించి అవసరమనుకుంటే సమ్మెకు పోవడానికి కూడా వెనకాడమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల శాఖ నాయకులు ధర్మరపు శ్రీనివాస్,రాగిరి వెంకన్న, సింగారపు స్వప్న, ఎండి అజిత్,పాషా, గుంశావళి,బండి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా?.....

- మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్ ఆగ్రహం
- అర్ధరాత్రి అరెస్టులతో సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయలేరు: జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/జూన్ 1 ,(చట్టం బ్యూరో) :** ధర్నా చౌక్ సాక్షిగా, అధికారం లోకి వస్తే నెలరోజుల్లో బిల్స్ క్లియర్ చేస్తామన్న దరిద్రులు అధికారం లోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా రూపాయి ఇచ్చింది లేదు. ఇదీ మీ జూటా పాలనా.

బిల్లులు ఇవ్వకుండా మూడేళ్ళుగా అడిగితె అరెస్టులు చేసుడేంది?

ఇదేనా మీ దరిద్రపు పాలన ?

వందకు పైగా సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటే,ఇంకా సిగ్గు, శరం లేకుండా అరెస్టులు చేసుడు దిక్కుమాలిన చర్య.

అభివృద్ధి పనులు చేసిన గ్రామ పంచాయతీల సర్పంచులకు బిల్స్ ఇవ్వకుండా చేతులకి బేడీలు వేసి , రేపు ఎమ్ మొహం పెట్టుకొని తెలంగాణ అవతరణ దినోత్సవం జరుపుకొనుడు ఏమాత్రం సిగ్గులేదు మీకు అని మరోమారు నిరూపించుకుంటున్నారు.

ముఖ్యమంత్రి నివాసం ముట్టడికి పిలుపునిచ్చారనే ముందస్తు సమాచారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ.. తాము చేసిన పనులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా అడుగుతుంటే, పరిష్కరిం చాల్సింది పోయి ఇలా రాత్రికి రాత్రే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులను అక్రమంగా అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టులతో సర్పంచుల ఉద్యమాలను, వారి పోరాట పటిమను అణచివేయలేరని హెచ్చరించారు. ప్రభుత్వం నియంతృత్వ ధోరణి వీడి, తక్షణమే సర్పంచుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఐ.ఐ.టి అడ్వాన్స్ డ్-2026 ఫలితాలలో "అల్ఫోర్స్" అఖండ విజయం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జూన్ 1 ,(చట్టం బ్యూరో) :** నేడు ప్రకటించబడిన ఐ.ఐ.టి అడ్వాన్స్డ్- 2026 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారు. కె. ప్రజ్ఞాన్ దీపక్ 75 వ ర్యాంకు సాధించగా, సి. హెచ్. లక్ష్మీహాసిని 400, ఎన్. రత్నప్రకాశ్ 497, బి. లిఖిత్ సాయి 785, ఎమ్. వశిష్ఠ 800, బి. స్పందన 954, కె. ధనుష్ 1294, ఎమ్. జోహన్ 1400, పటేల్ అక్షయ 1488, సి.హెచ్. అభిరామ్ రావు 1618, ఎ. సత్యవర్ధన్ 1678 ర్యాంకులు సాధించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను.

1,000 లోపు 6 మంది విద్యార్థులు,
2,000 లోపు 11 మంది విద్యార్థులు,
3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం.

పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల అహర్నిషలు కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ఎప్సెట్-2026లో మా అల్ఫోర్స్ విధ్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారు.

కరీంనగర్ జిల్లాలో ప్రప్రధమంగా ఐ.ఐ.టి. కోచింగ్ అంధించి అనేక మంది విధ్యార్థులు







ప్రతిష్టాత్మక ఐ.ఐ.టి.లలో సీట్లు సాధించే విధంగా తీర్చిదిద్దిన మొదటి మరియు ఏకైక విద్యాసంస్థ అల్ఫోర్స్ అని ఈ సంధర్భంగా తెలియజేయుచున్నాను. ప్రతీ సంవత్సరం అల్ఫోర్స్ అందించిన అద్భుతమైన ఐ.ఐ.టి కోచింగ్ ద్వారా ఐ.ఐ.టిలలో సీట్లు సాధించిన విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరగడం విశేషం. రాబోయే నీట్-2026 ఫలితాలలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.

ఐఐటి-2026 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను మన: స్ఫూర్తిగా అభినందిస్తున్నాను మరియు ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రేపు మండల కేంద్రాల్లో నిరసనలు

- రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- నేడు కోరుకొండలో వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ



**కోరుకొండ చట్టం :** గడచిన రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఈస్ట్ గోదావరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు.

రెండేళ్లు పూర్తి చేసుకున్న కూటమిపాలనపై "వెన్ను పోటుకు రెండేళ్లు" పేరుతో ఈ నెల ఒకటో తేదీ నుంచి 12వ తేదీ వరకు వివిధ రకాల నిరసన కార్యక్రమా లు నిర్వహించాలని పార్టీ అధిష్టానం ఆదేశించినట్లు ఆయన తెలిపారు.దీనిలో భాగంగా ఈనెల మూడో తేదీ కోరుకొండ లో ని తమ స్వగృహం నందు ఉన్న క్యాంపు కార్యాలయంలో వెన్నుపోటు కి రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ చేస్తామన్నారు.

ఈ నెల 4వ తేదీ న అన్ని మండల కేంద్రాల్లో టిడిపి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీలు ఢ బాండ్లను దగ్ధం చేసి నిరసన కార్యక్ర మాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి మీ మండల కేంద్రంలో నిర్వహించే ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము .

రాజానగరంలో గాంధీ బొమ్మ సెంటర్ లోను, కోరు కొండ లో బస్టాండ్ సెంటర్ లోను, సీతానగరంలో బస్టాండ్ సెంటర్ లోను గురువారం ఉదయం ఉదయం 9 గంటలకు మేనిఫెస్టో దగ్ధం కార్యక్రమం నిర్వహించినట్లు రాజా తెలిపారు .

# ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత, ఆదర్శ,కెజిబివి పాఠశాలలు మొత్తం 59 పాఠశాలలకు 12410 పాఠ్యపుస్తకాలు, 25580 నోట్ పుస్తకాలు, లైబ్రరీ పుస్తకాలు,ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ సోమవారం నుండి జరుగుతున్నదని జూన్ 12 బడులు తెరిచే నాటికి విద్యార్థులకు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి,ఐఇఆర్పి పత్తిపాక ఉపేందర్,సిఆర్పిలు చీర మురళి,ఇస్సంపల్లి ఉదయ్, మహ్మద్ సుల్తానా,నేరెళ్ల పద్మ, బండారు స్వాతి,నేలకొండ నాగవాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలి.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తహసిల్దార్ కు ఎం సి పి ఐ యు పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని అదేవిధంగా నిత్యవసర సరుకుల ధరలను అరికట్టాలని కోరుతూ కేసముద్రం తహసిల్దార్ వివేక్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము పెంచినటువంటి పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల మూలంగా పేద ప్రజల మీద తీవ్రమైన భారం పడిందని వీటి మూలంగా పేద ప్రజలకు మోయలేని భారంగా ఉన్నదని ఆయన అన్నారు.దీనితో నిత్యవసర సరుకుల ధరలు చుక్కల నంటుతున్నాయని ఆయన అన్నారు.నిత్యవసర సరుకుల ధరలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఆయన కోరారు.ఇంతే కాకుండా ఒకవైపు నిరుద్యోగం,ఆకలి చావులు,ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని వీటి మీద మాత్రం పాలకులకు ఏమాత్రం పట్టింపులు లేవని భారాలు మాత్రం మోపుతున్నారని ఆయన అన్నారు.ప్రజా ఉద్యమాలు తీవ్రం కాకముందే పాలకులు పెంచిన ధరలను తగ్గించాలని అదేవిధంగా పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అట్టి ధరలను అరికట్టాలని ఆయన అన్నారు.లేని ఎడల ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన తెలియజేశారు.ఈనాటి ఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎం సి పి ఐ యు నాయకులు: బి సూరయ్య, ఏ ఐ సి టి యు కార్మిక సంఘం నాయకులు: సింగిరెడ్డి కర్ణాకర్,ముదురు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.


# టెట్ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల

**జూన్ 16 నుంచి జూన్ 22 వరకు పరీక్షలు**

**హైదరాబాద్,జూన్1 :** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2026 షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 16 నుంచి జూన్ 22 వరకు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2 గంటల నుంచి 4:30 గంటల వరకు ఉంటుంది. పరీక్షలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. పేపర్-1, పేపర్-2 పరీక్షల తేదీలతో పాటు ఉత్తీర్ణత ప్రమాణాలను కూడా అధికారులు వెల్లడించారు. దీంతో పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ ప్రణాళికలను మరింత మెరుగ్గా రూపొందించుకునే అవకాశం లభించింది. టీఎస్ టెట్ పరీక్ష మొత్తం 150 మార్కులకు నిర్వహిస్తారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించాలి.బీసీ అభ్యర్థులు 50 శాతం మార్కులు పొందాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధిస్తే అర్హత పొందుతారు.

## చట్టం సాహితీ లోకం
95814 19999

## చిత్ర కవిత




### మూఢాచారమే-జంతుబలి!

పండుగ వచ్చిందంటే సంబరాలు
ఊరిలో జరుపుతారు జాతరలు
జనమంతా చేరుతారు పొలిమేరలు
ఆపైన ఇచ్చేస్తారు జంతుబలులు!

అనాదిగా వస్తున్న ఈ ఆచారాలు
పాటిస్తారు గ్రామీణ ప్రాంత ప్రజలు
పొలిమేర అమ్మవారికి పూజలు
నిర్వహిస్తారు ఆవూరి గ్రామ పెద్దలు!

గొఱ్ఱెనో, మేకనో వెంట తీసుకెళ్ళడాలు
డప్పులు, బాజాలతో ఊరేగింపులు
చేటలు చేతబట్టి వచ్చే అమ్మలక్కలు
పెద్దయ్యగారిస్తారు ఫోటోకు ఫోజులు!

అమ్మవారికి జంతుబలి ఇవ్వడాలు
దానివల్ల మంచి జరుగునని నమ్మకాలు
ఇవే మనలో ఉన్న మూఢవిశ్వాసాలు
ఎప్పటికి మారతారో తెలియని జనాలు!

ఆధునిక కాలంలో కూడా ఈ పోకడలు
ఇవి మారనట్టి సామాజిక రుగ్మతలు
దీనిని ఖండిస్తారు జంతు ప్రేమికులు
రావాలి మరలా సాంఘిక సంస్కర్తలు!

ఈ.వి.వి ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



## చట్టం సాహితీ లోకం
95814 19999

### కలౌ వేంకటనాయకౌ



గతులు ఖిలమైన వీ కలియుగము నందు
గతియు పతియు గురుడు
వేంకటనాయకుడు

దేహి బంధితుడయ్యె పంచేంద్రియమ్ముల
పాహియన భద్రమిడు పతిత పావనుడు
మోహ పంజరమందు మొద్దునిద్దుర మున్గె
మోహినీ రూప పురుషోత్తముడె దిక్కు

కామ వార్నిధిలోన దారి తెన్నెరుగ డిక
మీనావతారుడే మొనసి నిను కాపాడు
ఏముంది లోభంపు మొసలినను పీడించె
ఆ మదకరి గాచు అచ్యుతుడె తోడౌను

కోపతాపంచేత గురుతెరుగ హరి మహిమ
పాపహరుడా హరి భృగుగర్వ మూడ్చెను
ఓ పరాత్పర మద మత్సరాంధ్యము బడితి
శాపముల తెగటార్చ నా రామ కృష్ణులే

పలుమాయలకు జిక్కి పలుమారు లోడితి
కలియుగాధిపుడు వేంకటనాథుడే శరణు
అలమేలు మంగమ్మ అండనుండేతండ్రి
విలవేల్పు మేల్కొల్పు మీ శంకరుని పెరిమ

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఆనందానికి చిరునామా


సుఖమైనా, దుఃఖమైనా
జీవిత గాథలోని రెండు అధ్యాయాలే
అవి సంపదలతో కొనేవి కావు,
పేదరికంతో పోయేవి కావు.

మేడలెత్తిన భవంతుల్లోనూ
మౌనంగా కన్నీళ్లు జారుతుంటాయి,
వెలుగులతో నిండిన గదుల్లోనూ
వేదనలు నీడల్లా వెంటాడుతుంటాయి.

తలరాతలో సంతోషం విత్తనమై ఉంటే,
పూరిగుడిసె కూడా పండుగవుతుంది
చిరునవ్వు చెలిమిగా వస్తుంది,
ఆనందం ఆ ఇంటి గుమ్మం దాటి విరబూస్తుంది.

డబ్బు శరీరానికి సౌకర్యం ఇవ్వగలదు,
కానీ మనసుకు ప్రశాంతతను కాదు
సంపద చేతిలో ఉండవచ్చు,
సంతోషం మాత్రం హృదయంలోనే పుడుతుంది.

అందుకే జీవితం విలువ




ఉన్నదానిలో కాదు, అనుభవించేదానిలో ఉంది
భవనం ఎంత పెద్దదో కాదు,
అందులో మనసులు ఎంత హాయిగా నవ్వుతున్నాయో అదే ముఖ్యం.

రామడుగు
వేణుగోపాల్
దోహా , ఖతార్
(మంథని)

-----------

## చట్టం సాహితీ లోకం
95814 19999

### దివాలా



వాడు ఈగలు జోపుతున్నాడు వాడు దివాలా తీశాడు వాడు ఐపి పెట్టాడు వాడికి తిండికి టికానా లేదు సమాజం లో చాలా మంది పరిస్తితి దుర్భరం ఏదీ కొనేటట్టు లేదు తినేటట్టు లేదు ప్రజలు పీనాసులుగా మారక తప్పదు
యుద్ధాలు ఆందోళనలతో ప్రపంచం మండిపోతోంది ధరలకు రెక్కలు వస్తున్నాయి నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తుకపోసుంటున్నారు సంపాదన కోసం ప్రజలు వలసలు పోతున్నారు దోపిడీ దళారీతనం పెరిగి పెత్తందారీ వ్యవస్త పెరిగిపోతుంది స్వేచ్ఛ సమానత్వం కనుమరుగైపోయింది నీటికి కూటికి కాటికి కట కట గూడు లేక గుడరాల్లో తలదాచుకుంటున్నారు రూపాయి విలువ దిగజారిపోతోంది ఇంతకీ మనిషి మనుగడ ఎక్కడికి పోతుంది సమాజ పోకడలు చూస్తే భయమేస్తుంది ప్రపంచ దేశాలు ఆలోచించాలి సామాన్యునివైపు కాస్త కనికరం చూపాలి ...

డి చాంద్ బాషా
రచయిత

## చట్టం సాహితీ లోకం
95814 19999

### శ్రీ సత్య సాయి.... గేయం : ఎదురుచూస్తున్నది మామది."



ప :-శ్రీ సత్య సాయి. శ్రీ సత్య సాయి

నినుమరువనోయి..మదినినుమరువదోయి.. 2

శ్రీ సత్య "

చ :- శ్రీ సత్య సాయి శ్రీ సత్య సాయి
మదితలిచి నెంతోహోయి, 2
కోరిన కోర్కెలు తీర్చే వోయి
కన్న తల్లిలా కాచే వోయి........" శ్రీ సత్య "

చ :- కార్తీక మాసాన సోమవారమునాడు
జన్మించినాడవు కడు సోముడల్లే
అనంతపురాణఆత్మజ్యోతిగ వెలుగొందినావు
పుట్టపర్తినాడె పావనమాయే.... "శ్రీ సత్య "

చ:-బాల్యమందునబహుగుణ శీలివి
సత్య ధర్మ శాంతి ప్రేమ అహింసలే
బంగారు భవితకు మేలంటివి..
నిను కాంచుటకవియేమెట్లంటివి....." శ్రీ సత్య "

చ:- జగతికివిలువలు ఎన్నో నేర్పితివి.
మతములన్నీ ఒకటంటివి
దైవము కూడా ఒకడంటివి
దిక్కులేని వారికి నీవే దిక్కేతివి....."

చ:- మానవసేవయే మేలంటివి
మందిసేవయే మాధవసేవంటివి
ఉచిత విద్య, వైద్యమేగొప్పంటివి
పేదల కవియే వరమంటి వి........
"శ్రీ సత్య"

చ:- ప్రశాంత చిత్తమేనీదంటివి
జగతినలు మూలలా నీవంటివి
జనులహృదయమే నిదంటివి
నినుతలచినవారికి రక్షగ నీ వుంటివి.."శ్రీ"

చ:-ఎందరో కలరీనాటికి
ఎప్పటికైనామాకొరకే
నీవోస్తావని ముమ్మాటికీ
ఎదురుచూస్తున్నదిమా మది
"శ్రీ సత్య "

డాక్టర్ కవికోకిల కొఠారివెంకటరత్నం.
కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయులు.
వి. కోట. చిత్తూరు జిల్లా.
9000169823.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఇప్పుడు కాకుంటే..మరెప్పుడూ కాదు

( Now or Never)
ఇప్పుడు కాకుంటే..మరెప్పుడూ కాదు
ఇప్పుడొచ్చిన అవకాశం మళ్లీ రాదు.
ఇప్పటి సదవకాశాన్ని..వినియోగించుకోకుంటే
ఒక చక్కని అవకాశం.. చేజారినట్టే.

గడిచిన కాలం ఎలా తిరిగి రాదో
అలాగే..చేజారిన అవకాశం..
తిరిగి లభించక పోవచ్చు.
రాత్రి వచ్చిన కల..రేపటికి కల్లే మరి.

పారే జలపాతపు నీటిని
ఎలా..రెండో సారి తాక లేమో
అలాగే..పోయిన అవకాశాన్ని
మరలా పొంద లేము.

అదృష్టం.. ఒక్క సారే తలుపు
తడుతుంది.తలుపులు తీసి
ఆహ్వానిస్తే..' లక్కు ' చటుక్కున
లోని కోస్తుంది.



ఈనాడు దూరమైన అదృష్ట లక్ష్మి
మళ్లీ నీ దరి చేరడం దుర్లభం.
ఆరోగ్య లక్ష్మి కూడా అంతే..
అనారోగ్యాన్ని మించిన దారిద్ర్యం వేరొకటి ఉండదు.


అష్ట ఐశ్వర్యాలు, అష్ట లక్ష్ములు
జీవితంలో ఒక్కసారే లభిస్తుంది.
వచ్చినప్పుడు వద్దనుకొంటే..
జన్మలో మళ్లీ లభించదు..!!

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

-----------


## చట్టం సాహితీ లోకం
95814 19999

### " మరో ఆకాశంలో నక్షత్రాలు అమ్మ.. నాన్న" "కని పెంచే అద్దానికి నిబద్ధులం మేము"



-నా తల్లితండ్రులు నక్షత్రాలు ఫలాలు,పుష్పాలు ఇచ్చే హరిత వనాలు,
-దేవతలకు బోనాలు ప్రసాదాలు, భగవంతుని పాదాలు, సాక్ష్యాయత్కరాలు,
-అస్తమించని సూర్య చంద్రులు,తేనెనిచ్చే, కుట్టని తుట్టెలు,
-బంగారమిచ్చే కోలార్ గనులు, కింబర్లీ వజ్రపు నిధులు, క్వారీలు,
-ఆలనా,పాలన,పోషణ రక్షణ,స్తన్యపాన క్షీరం, రక్త హీనత ఉన్నా, దూషణ సున్నా,సంయమనం మిన్న,
-అమ్మ మరోబ్రహ్మ,నాన్నమనసు వెన్న,అందరికన్నా మిన్న,
-తల్లిదండ్రులు ద్వంద సమాసమే గానీ,ద్వంద నాలుకలు,మనసులు లేవు, ఒకటే వ్యాకరణం,
-పిల్లల్ని సంపదగా భావిస్తారు,ఆపదగా కాదు, దీనికి ద్విపద లేదు,
-తల్లి, తండ్రుల పాపాలు, శాపాలు, రూపాలు, వేరే పిల్లలుకు మరణకూ పాలుగా వద్దు,
-శారీరక పోలికలు, వంశపారంపర్య జీన్స్ వస్తాయి, తల్లిదండ్రుల నిర్బంధం, అభివృద్ధి, వారి శ్రేయస్సు నిరంతరం , పిల్లలు కోసమే,
-తల్లితండ్రుల నిర్మాణాత్మక ప్రశ్నావళి రూపకల్పన, విద్యాస్థితి, పరిశుభ్రత,పారిశుధ్యం ఆరోగ్యసంరక్షణ, ఆర్థిక స్థితి, కుటుంబ సంక్షేమం కోసం, మాత్రమే,
-భాగస్వామి తల్లిదండ్రుల మధ్య స్థితి స్థాపకత్వం,స్థిరత్వం కుటుంబ వ్యవస్థ స్వావలంబన, నాణ్యతకు మాత్రమే,
-తలరాత బ్రహ్మది తనువు తల్లిది,తపన తండ్రిది, భవిత,బ్రతుకు,ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరే భాధ్యత,మీ ఇంటిపేరు కావాలి,
-అసాధ్యాలను సుసాధ్యం చేసుకో, ఒక రంగు కాగితంతో రంగులరాట్నం తయారు చేయి,
సృష్టీ లో జీవరాశులులో స్వార్థం లేనిది అమ్మ ప్రేమ మాత్రమే,గొప్ప వ్యక్తిత్వము,మానవత్వం గల వారు నాన్న లా మౌనంగా ఉంటారు,
-బరువులు మోసేవారి కంటే భాద్యతలు భరించువారు తల్లితండ్రిలా,గొప్ప ఔన్నత్యంతో ఉంటారు,
-స్క్రీన్ మనది,స్క్రీన్ ప్లే బ్రహ్మదేవుడుది,జీవిత పుస్తకంలో పేజిలు మనం, ఒక పేజీ నాకివ్వండి,
-దీనిలో రహస్యం,గోప్యత అవసరం,అల్లరి చేయను,అల్లరిపాలు కాను, ఒంటరిని కానీ, తుంటరిగా ఉండను,
-కౌమార ఆత్మ గౌరవాన్ని తల్లిదండ్రులు శైలి సంరక్షించాలి,కుటుంబాన్ని ఒక గాడిలో నడిపించే నావలలు మీరు,
-కుటుంబ సంఘిట తత్వానికి కర్తలు మీరు, సూక్తినిధికి విధిగా మదిలో నిలిచారు,
-ఆశయ సాధనకు,కుటుంబ సేద్యానికి అన్నదాతలు మీరు,
-నా రక్తం ఎర్రగా ఉన్నంతవరకు,అక్కా చెల్లెల్లు అస్తిత్వానికి అంగరక్షకుడ్ని నేను,
-ముళ్ళ కంచెలు వేసినా,వివాహభందం తో సరిపెట్టక,మూడు ముళ్లుతో తన రెండు కాళ్ళ మీద నిలబడేలా చేస్తాం,
-గాయం, ఎదురుదెబ్బలు తగలనివ్వకుండా, లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వారిపై కవచాలులా ఉంటాం,
-అభద్రత పోగొట్టి, ఉనికిని కాపాడే, నైపుణ్య,మానవాభివృద్ధిలో మీరిచ్చిన స్ఫూర్తితో,అంకెలు,ఆజ్ఞ, సంజ్ఞ, దివ్యాజ్ఞ అవుతాం....
-మరో ఆకాశంలో నక్షత్రాలు అమ్మ..నాన్న, కనిపించే అద్దానికి,వాస్తవానికి ఒకరును,నమ్మకానికి మరొకరును కట్టుబడే, అంటిపెట్టుకొనే నిబద్ధులం మేము..

-చందు ఆంజనేయులు, విశ్రాంత ప్రాచార్యులు, సామాజిక విశ్లేషకులు,



## చట్టం సాహితీ లోకం
95814 19999

### కవితా వైభవం



కవితలకు...శీర్షిక తలమానికం ---
చదివే మనసుకు తొలి చిరునవ్వు,
కవితామందిరానికి సుందర ద్వారం,
పాఠకుని ఆకర్షించే పుష్పమాలికలో తొలిపుష్పం॥

కవితలకు...అంశం ప్రధానం ---
భావాలకు బలమైన పునాది,
ఆలోచనలకు ఆకాశవీధి,
అర్థవంతమైన సందేశాలకు అక్షరాధారం॥

కవితలకు...శైలి ప్రాణం ---
పదాలకు పరిమళం పూయించేది,
భావాలకు భంగిమలు అద్దేది,
తేనెజల్లులు కురిపించే కవికంఠ మాధుర్యం॥

కవితలకు...ఆరంభం ఆకర్షణీయం ---
ఉదయభానుని తొలి కిరణంలా,
వీణానాదపు తొలి స్వరంలా,
పాఠకుని మనసును కట్టిపడేసే అమృతపలుకుల ఆహ్వానం॥

కవితలకు...ముగింపు మననీయం ---
మనసులో ముద్ర వేసేది,
ఆలోచనల్లో అలలు రేపేది,
చదివిన తరువాత కూడా చిరకాలం వెంటాడే జ్ఞాపకం॥

కవితలకు...పోలికలు అలంకారం ---
పూలకు పరిమళాలైనట్లు,
చంద్రునికి వెన్నెలైనట్లు,
భావాలకు సొబగులు చేకూర్చే సాహిత్య సుందరాభరణం॥


కవితలకు...మదులముట్టటం ప్రశస్తం ---
హృదయతంత్రులను మీటి, అంతరంగాలను తట్టి,
ఆనందాశ్రువులను కార్పించి
ఆత్మను ఆలోచనల్లో ముంచటం॥

కవితలు... కళ్ళకు చూపాలి అందం,
కర్ణాలకు పంచాలి పరమానందం,
పెదాలకు పూయాలి మకరందం,
మదులకు అందించాలి అరవిందం॥

అందుకే...కవిత అంటే కాదు అక్షరాల ప్రవాహం,
అది హృదయస్పందనల కర్పూరహారతి సుగంధం,
కవిత అంటే కాదు పదాల సమూహం,
అది భావసౌరభాల విరిసిన ఉద్యానవనం॥

శీర్షికతో శోభిల్లి, అంశంతో అర్థవంతమై,
శైలితో జీవం పొంది, కవిశ్రమతో సుందరరూపమై,
భావాలతో హృదయాలను తాకినప్పుడే ---
కవితకు కలుగుతుంది కాలాతీతమైన వైభవం॥

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.






## ప్రత్యేక తెలంగాణ లో సాధించిందేమిటి ?

( జూన్ 2 వ తేదీన తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా.....)



ప్రత్యేక తెలంగాణ కోసం
విద్యార్థుల బలిదానాలు
తల్లిదండ్రులకు గర్భశోకాలు
తొలిదశ మలిదశ
ఉద్యమకారుల
త్యాగఫలం
ఉద్యమ స్ఫూర్తి
పోరాట పటిమ
వారికి గుర్తింపేది?
ఉద్యమ కారుల గుర్తింపు కోసం తండ్లాట
త్యాగాల తెలంగాణ అభివృద్ధికోసం దేవులాట
సామాజిక న్యాయం కోసం కొట్లాట
నీళ్ళు నియామకాలు నిధుల కోసం పోరాటం
అధికారం కోసం ఆరాటం
విద్యార్థుల జీవితాలతో చెలగాటం
ప్రాజెక్టుల పేరిట
ఔటర్ రింగ్ రోడ్డు ఇన్నర్ రింగ్ రోడ్డు
లంటూ ఊర్లకు ఊర్లు
చిరునామా లేని ఉత్తరాలు
దళితుడిని ముఖ్యమంత్రి
ఎస్సీ ఎస్టీ బీసీ పేద బడుగు బలహీన వర్గాలకు మూడు ఎకరాల భూమి
బంగారు తెలంగాణ
హామీ లకే పరిమితం ఆచరణలో అంతా శూన్యం
నియామకాలు లేక
నిరుద్యోగుల ఎదురు చూపులు
వేళ్ళ మీద లెక్క పెట్టినంత మందికే నిధుల మళ్లింపు
పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు లేవీ?
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో
ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పెంపు
సమస్యల పరిష్కారానికి ముప్పు
ప్రజల నెత్తిన రోజు రోజుకు పెరుగుతోంది అప్పు
జయ జయయే తెలంగాణ జననీ జయకేతనం కు రాష్ట్ర గీతంగా గుర్తింపు
తెలంగాణ రచయితల కవుల రచనలు పాఠ్య పుస్తకాలలో ముద్రణ
సకల జనుల సమ్మె
ఉద్యోగ ఉపాధ్యాయుల నిరసన
విద్యార్థుల తరగతుల బహిష్కరణ
పార్టీల కతీతంగా నాయకుల ఉద్యమ బాట
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బావుట
తెలంగాణ ఏ ఒక్కరిదో ఇద్దరిదో సొంతం అనుకుంటే పొరపాటు
కవుల రచయితల విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయుల డాక్టర్ ల ఇంజనీర్ల న్యాయవాదుల సింగరేణి కార్మికుల సమ్మె అందరి కృషి
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ఖుషి

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
అధ్యక్షులు,
హైదరాబాద్ ఓల్డ్ సిటీ రైటర్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (హౌకా),
సైదాబాద్ హైదరాబాద్.59

# పెద్దిలో స్పోర్ట్స్‌కే ప్రాధాన్యం


### హీరో రామ్‌చరణ్

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని విడుదల దగ్గర పడుతుందడడంతో సోషల్ మీడియాలో రోజుకో వార్త వైరల్ అవుతోంది. 'జగదేకవీరుడు అతిలోకసుందరి'లోని సూపర్ హిట్ సాంగ్ 'అబ్బనీ తియ్యనీ దెబ్బ'ను ఇందులో రీక్రియేట్ చేశారని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రామ్ చరణ్ దీనిపై స్పందించారు. మీరు కొన్ని విషయాలు బిగ్‌స్క్రీన్ మీద చూసి తెలుసుకోవాలి. మేం ఆ పాటను రీక్రియేట్ చేయలేదు. కథకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. అలాంటివి అన్నీ యాడ్ చేస్తే ఇది మరీ కమర్షియల్ సినిమా అవుతుంది. అది ఐకానిక్ సాంగ్‘ అని చరణ్ అన్నారు. ఇక 'పెద్ది' గురించి మాట్లాడుతూ.. ‘క్రీడలపై పూర్తి ఫోకస్‌తో ఉంటూ వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే వాళ్లు దీన్ని కచ్చితంగా చూడాలి. థియేటర్ నుంచి భావోద్వేగంతో బయటకు వస్తారు. వీక్ మైండ్ ఉన్నవాళ్లు కూడా చాలా స్ట్రాంగా ఆలోచించడం ప్రారంభిస్తారు. జీవితంలో అత్యంత కష్టమైన సమయాలను ఎలా ఎదుర్కోవాలో అనేదానిపై స్పష్టమైన ఆలోచన వస్తుంది. మనకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా జీవితం ముందుకు సాగిపోవాలి అని 'పెద్ది' మనకు నేర్పుతాడు. ఈ జనరేషన్ కచ్చితంగా తెలుసుకోవాల్సిన



విషయమిదని రామ్ చరణ్ తెలిపారు.

ఇక, తండ్రి చిరంజీవిని చూసి ఎంతో స్ఫూర్తి పొందానని రామ్ చరణ్ చెప్పారు. ఆయన లేకపోతే తన జీవితమే లేదన్నారు. బాబాయ్ పవన్ కల్యాణ్‌ను చూసి ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు.







# శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

### నగరంలోని విమల్ థియేటర్ వద్ద కొంత షూట్ కోసం యత్నాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రాల్లో 'స్పిరిట్' ఒకటి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ పాత్రల్లో ఒకటిగా భావిస్తున్న ఈ చిత్రంలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కావడం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సినిమా తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు సాక్ష్యంగా నిలిచిన ఈ థియేటర్ ఇప్పుడు 'స్పిరిట్' షూటింగ్‌కు వేదికగా మారింది. ఈ ప్రత్యేక షెడ్యూల్‌లో కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కూడా ఈ షూట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఆయన థియేటర్‌కు రానున్నారనే వార్త బయటకు రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. షూటింగ్ ప్రదేశం చుట్టూ అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో జనసందోహాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 'స్పిరిట్' చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, ఎమోషన్, క్రైమ్ డ్రామా అంశాల కలయికతో ఈ కథ రూపొందుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి నటిస్తోంది. 'యానిమల్' తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఆమె నటిస్తున్న మరో చిత్రం కావడం విశేషం. మరోవైపు ప్రముఖ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు టాలీవుడ్‌లో పూర్తి స్థాయి తొలి భారీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. అలాగే కాంచన, ఐశ్వర్య దేశాయ్ తదితరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.



# అరసన్‌లో ప్రియాంక అరుల్ మోహన్

వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ.. దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది అందాల తార ప్రియాంక మోహన్. గతేడాది 'ఓజీ'తో అలరించిన ఈమె.. ఈ ఏడాది 'మేడ్ ఇన్ కొరియా'తో ప్రశంసలు దక్కించుకుంది. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హీరో శింబు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'అరసన్'. వెట్రిమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా ప్రియాంక మోహన్‌ను ఎంపిక చేసే పనిలో పడిందట చిత్రబృందం. ప్రస్తుతం ఈ విషయంపైనే చర్చలు జరుగుతున్నాయని, త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని ప్రియాంక సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'తో పాటు కవిన్ సరసన మరో చిత్రంలో నాయికగా బిజీగా ఉంది.



# పొలాచ్చిలో చిరు మూవీ షూటింగ్

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కలయికలో ఓ సినిమా రూపొందుతోంది. 'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత వీళ్లిద్దరి నుంచి రానున్న రెండో చిత్రమిది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనుందని తెలిసింది. దాదాపు రెండు వారాలకు పైగా సాగే ఈ షెడ్యూల్‌లో చిరుపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది మాస్ అంశాలతో నిండిన పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సిద్ధమవుతోంది. దీంట్లో చిరంజీవి పాత్ర రెండు కోణాల్లో కనిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



# వ్యక్తిత్వ హననం చేసే ట్రోల్స్

### ట్రోల్ చేస్తున్న వారిపై మాధురి మండిపాటు

సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేస్తున్న వారిపై మండిపడ్డారు బాలీవుడ్ సీనియర్ నటి మాధురి దీక్షిత్. ఆమె, కథానాయిక త్రిప్తి దిమ్రి, ధర్మ దుర్గా ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'మా బెహెన్'. ఈ నెల 5న ఓటీటీ వేదికగా ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలోనే మాధురి, త్రిప్తి ఓ ఇంటర్వ్యూలో సామాజిక మాధ్యమాల్లో నటీమణులపై వస్తున్న ట్రోల్స్ గురించి తమ వ్యక్తిగత అభిప్రాయాల్ని పంచుకున్నారు.

ఐశ్వర్య 20 ఏళ్లుగా కేన్స్ చిత్రోత్సవాలకు హాజరవుతున్నారు. దేశం మొత్తానికి గర్వ కారణంగా నిలిచిన వ్యక్తి ఆమె. అలాంటి ఆమెను దుస్తులు, ఆకృతి లాంటి ఇతరత్రా వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుని మరి వ్యాఖ్యలు చేస్తున్నారు. అలా చేసి ఆమె స్థాయిని తగ్గించలేరు. అలాంటి వ్యక్తులపై ట్రోల్స్ చేసేవారు నేటి యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో గ్రహించాలని అనుకుంటున్నాను. మీ విలువ మీ రూపం పై ఆధారపడి ఉంటుంది, విజయాలపై కాదు అనే సందేశం ఇస్తున్నారా? ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే సందేశం. ఇది వరకు కూడా ఇలాంటివి ఉండేవి కానీ, ఇప్పుడు ప్రతి చిన్న విషయాన్ని కంటెంట్‌గా మార్చుతున్నారు. ఇది కొంచెం చికాకుగా అనిపించినా.. నేటి వాస్తవమిదే‘ అన్నారు. త్రిప్తి మాట్లాడుతూ.. ‘ఇంట్లో కూర్చుని ఇతరులపై వ్యాఖ్యలు చేయడం చాలా సులభం. కానీ, వారి స్థానంలో ఉండి ఆలోచిస్తే దాని వెనుక పడిన కష్టం గురించి తెలుస్తుంది. అనన్య లేదా ఐశ్వర్య అయినా.. వారిద్దరూ తమ జీవితంలో చాలా కష్టపడ్డారు. ఏదైనా ఒక పని కోసం



మన సమయం, శ్రమని వెచ్చించినప్పుడు దాని ఫలితం విషయంలో కొంచెం భయం ఉంటుంది. సినిమా విడుదలకు ముందు ఇంతే. ప్రేక్షకులు కూడా డబ్బులు చెల్లించి మీ పనిని చూస్తున్నారు. కాబట్టి అది వారికి నచ్చకపోతే దానిపై వ్యాఖ్యానించే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం కాకుండా దాన్ని మరేదైనా విషయంతో ముడిపెట్టినప్పుడు అది నాకు చికాకు కలిగిస్తుంది‘ అని అంది త్రిప్తి.



# ముగిసిన ఐపిఎల్2026 సంబరం



## వరుసగా రెండోసారి కప్ప రాయల్స్ వశం

## కొత్త క్రికెటర్ల ప్రతిభను వెలికితెచ్చిన ఐపిఎల్

న్యూఢిల్లీ,జూన్1(ఆర్ఎన్ఎ): దాదాపు రెండునెలల పాటు సాగిన ఐపిఎల్ 2026 సంబరం ముగిసింది. ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా యువ క్రికెటర్లు ఎంతోమంది తమ సత్తా చాటారు. వైభవ్ సూర్యవంశీ లాంటి వారు భవిష్యత్ ఇంటియా టీమ్‌కు తురుపుముక్కలా కనిపించినట్లే. దాదాపు రెండున్నర నెలల పాటు అభిమానులు సమ్మర్ ఎంజయ్ చేశారు. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఐపీఎల్ ఫైల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. వరుసగా రెండో సారి ఐపీఎల్ ట్రోఫీ సాధించింది. గుజరాత్ టైటాన్స్ నిర్దేశిరచిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో గుజరాత్ టైటాన్స్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించిన ఆర్సీబీ వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2026 ఫైల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దాంతోపాటు ట్రోఫీని ఈసారి కూడా అభిమానులకే అంకితం చేస్తున్నట్లు వెల్లడించాడు.'కోహ్లీ గురించి చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. కెరీర్‌లో అతడు సాధించలేనిది అంటూ ఏమీ లేదు. విరాట్ ఎంత గొప్ప ఆటగాడో కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. మైదానంలోనే కాదు.. బయట కూడా అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. జట్టులోని ప్రతి ఆటగాడితో మాట్లాడుతుంటాడు. క్రికెట్‌కు సంబంధించిన విషయాలే కాకుండా జీవితానికి ఉపయోగపడే అంశాలపై కూడా సూచనలు ఇస్తుంటాడు. నేను ఎప్పుడూ విరాట్‌ను గమనిస్తూ ఉంటాను. నెట్స్‌లో అతడు చూపించే ఉత్సాహం, మ్యాచ్‌లో కనిపించే ఎనర్జీ ఒకేలా ఉంటాయి. అదే కోహ్లీ ప్రత్యేకత' అని పాటీదార్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో విరాట్ 675 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరుసగా రెండో కప్పును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. ఫైనల్ కోసం ఇక్కడికి వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడును ప్రదర్శించాం. జట్టులోని ప్రతి బౌలర్‌ను నేను మెన్షన్ చేయాలి. కెప్టెన్‌గా ఇక్కడ నా ప్రయాణం అద్భుతం. గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. కానీ ఈసారి అంచనాలు ఉన్నప్పటికీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం. తొలి మ్యాచ్ నుంచే దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. మేం ఎక్కడికి వెళ్లినా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం ఏం చేసినా తక్కువే. ఈ సలానూ కప్ నమ్దు.. ఈ సారి కూడా ట్రోఫీని అభిమానులకే అంకితం చేస్తున్నా' అని పాటీదార్ వెల్లడించాడు. ఇదిలావుంటే వరుసగా రెండో టైటిల్ సాధించిన ఆర్సీబీ జట్టుకు, ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి కర్నాటక కాబోయే సిఎం శివకుమార్ అభినందనలు తెలిపారు. జట్టు అద్భుత ప్రదర్శనతో మరోసారి ఛాంపియన్‌గా నిలవడం కర్ణాటక ప్రజలకు గర్వకారణమని ప్రశంసించారు. విరాట్ కోహ్లీ వేగవంతమైన అర్ధశతకంతో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును గెలిపించాడు. అయితే ఐపీఎల్ ఫైనల్ వేదికపై కర్ణాటక కాబోయే శివకుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఆర్సీబీ ఫ్యాన్స్‌కు అన్యాయం జరిగిందని అన్నారు. ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సింది. కొన్ని కారణాల వల్ల మ్యాచ్‌ను మరో వేదికలో నిర్వహించారు. ఆర్సీబీ అభిమానులకు అన్యాయం జరిగింది. దీనిపై ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు' అని శివకుమార్ పేర్కొన్నారు.

# చట్టం స్పోర్ట్స్

## వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌కు ఐపీఎల్ ఫ్యాన్స్ ఫిదా..!



ఐపీఎల్ 2026 సీజన్‌లో 15 ఏళ్ల రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అదరగొట్టాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో అందరికంటే టాప్‌లో నిలిచి ప్రపంచ క్రికెట్‌ను అబ్బురపరిచాడు. బుమ్రా, రబాడా, కమిన్స్, హేజిల్‌వుడ్ లాంటి ప్రపంచ స్థాయి బౌలర్లను సైతం దయాదాక్షిణ్యాలు లేకుండా ఉతికేసిన ఈ పాలబుగ్గల చిన్నోడు.. ఈ ఎడిషన్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. ఈ సీజన్ పేరు చెబితేనే తన పేరు గుర్తొచ్చేలా చేశాడు. ఐపీఎల్ 2026లో ఆరెంజ్ క్యాప్ రేసులో ఎవరు ఉంటారు? సీజన్ ప్రారంభానికి ముందు ఈ ప్రశ్నకు సమాధానంగా విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిషేక్ శర్మ లాంటి వారి పేర్లు వినిపించాయి. కానీ కట్ చేస్తే.. ఇప్పుడు ఆ లిస్ట్‌లో 15 ఏళ్ల పాల బుగ్గల చిన్నోడు టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. బుమ్రా, రబాడా, కమిన్స్, హేజిల్‌వుడ్ లాంటి హేమాహేమీ బౌలర్లను ఊచకోత కోసిన వైభవ్.. ఈ సీజన్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. తన బ్యాటింగ్ నైపుణ్యాలతో ప్రపంచ క్రికెట్‌ను అబ్బురపరిచాడు. సమస్త క్రికెట్ అభిమానుల దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. తన అరంగేట్ర సీజన్ అయిన ఐపీఎల్ 2025లోనే వైభవ్ సత్తాచాటాడు. కానీ ఈ సీజన్‌లో మాత్రం అంతకుమించి రాణించాడు. క్రీజులోకి వచ్చిన మొదటి బంతి నుంచి బాదడం పనిగా పెట్టుకుని.. రికార్డులు కొల్లగొట్టాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో కనీవినీ ఎరుగని రికార్డులను సొంతం చేసుకున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి స్టార్ ప్లేయర్లకు సైతం దక్కని రికార్డులను 15 ఏళ్ల వయసులోనే సొంతం చేసుకున్నాడు. తన జట్టు టైటిల్ గెలవకపోయినా.. ఐపీఎల్ 2026లో హీరోగా మారిపోయాడు. ఈ సీజన్ పేరు చెబితేనే.. తన పేరు గుర్తొచ్చేలా చేశాడు. వైభవ్‌కు వచ్చీ రాగానే బాదతాడనే పేరు ఉంది. కానీ క్వాలిఫయర్-2 మ్యాచులో తనలోని అసలైన క్రికెటర్‌ను అతడు బయటకు తీశాడు. ఎప్పుడూ ఫోర్లు, సిక్సర్లు బాదడమే కాదు.. పరిస్థితులకు తగ్గట్లు తనను తాను అన్వయించుకుని కూడా ఆడగలనని నిరూపించాడు. తాను చూపిన పరిణతితో బ్యాటర్‌గా మరో మెట్టు ఎక్కేశాడు. టోర్నీ ఆసాంతం తన బ్యాటింగ్ విన్యాసాలతో.. లీగ్‌కే ప్రత్యేక ఆకర్షణగా మారిపోయాడు. కోహ్లీ, ధోనీ, రోహిత్‌కు ఉన్నట్లుగా ప్రత్యేక ఫ్యాన్ బేస్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ సీజన్‌లో అతడు అందించిన వినోదానికి ఐపీఎల్ అభిమానులు థ్యాంక్స్ చెబుతున్నారు. వచ్చే సీజన్‌లో టైటిల్ సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ సీజన్‌లో ఆడిన 16 మ్యాచులలో 766 పరుగులు చేశాడు వైభవ్. ఫైనల్‌లో గిల్, సుదర్శన్ హాఫ్ సెంచరీలు స్కోరు చేయకపోతే.. ఈ ఎడిషన్‌లో ఆరెంజ్ క్యాప్‌ను సైతం ఈ 15 ఏళ్ల కుర్రాడే సొంతం చేసుకుంటాడు.

......

## 5 ఏళ్ల వయసులోనే మొదలైన ప్రయాణం



ఐపీఎల్ 2026 సీజన్‌లో క్రికెట్ అంటే పెద్దగా తెలియని వాళ్ళను కూడా ఆకర్షించిన ఒకే ఒక్క కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి సంచలనం సృష్టించిన ఈ 15 ఏళ్ల కుర్రాడి బ్యాటింగ్‌కు యావత్ క్రికెట్ ప్రపంచం ఫిదా అయింది. అలాగే నిన్న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన క్వాలిఫైయర్ 2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోయినప్పటికీ, వైభవ్ మాత్రం 47 బంతుల్లో 96 రన్స్ చేసి మరోసారి తన సత్తా చాటాడు. ఈ 15 ఏళ్ల పవర్ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ స్వస్థలం బీహార్ అని అందరికీ తెలిసిందే. ఇక తండ్రి చిన్నప్పుడే తన పరిధిలో క్రికెట్ ఆటను అలవాటు చేశాడు. అయితే అతని క్రికెట్ ప్రయాణం ఏ పెద్ద కార్పొరేట్ అకాడమీలోనో ప్రారంభం కాలేదు. ముజఫర్‌పూర్‌లోని ఒక సాధారణ ముఖర్జీ సెమినరీ మైదానంలో అతని పునాది పడింది. రంజీ ఆటగాడు, వైభవ్ మొదటి కోచ్ అయిన అతుల్ ప్రియంకర్ తెలిపిన వివరాల ప్రకారం కేవలం 5 ఏళ్ల వయసులోనే వైభవ్ తన వద్దకు క్రికెట్ నేర్చుకోవడానికి వచ్చాడట. దాదాపు 3 ఏళ్ల పాటు అక్కడ అకాడమీలోనే ప్రాక్టీస్ చేసిన తర్వాత మెరుగైన వసతుల కోసం, ఇంకా పెద్ద ఆటగాళ్లతో ఆడటం కోసం తాజ్‌పూర్ వెళ్లాల్సి వచ్చింది. ఇక అక్కడ కోచ్ మనీష్ ఓజా దగ్గర తన ఆటను మరింత మెరుగుపరుచుకున్నాడు.వైభవ్?కు ఆటలో ఉన్న అతి పెద్ద బలం ఎవరికీ భయపడకుండా ఆడే తత్వం అని కోచ్ అతుల్ చెబుతున్నాడు. క్రీజులో ఉన్నప్పుడు బౌలర్ ఎవరు, అతని రికార్డు ఏంటి అనే విషయాలను వైభవ్ అస్సలు పట్టించుకోడట. ఈ సీజన్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ లాంటి వరల్డ్ క్లాస్ బౌలర్ల బౌలింగ్‌లో కూడా అతను ఏమాత్రం భయపడకుండా భారీ సిక్సర్లు కొట్టిన విధానమే అందుకు నిదర్శనం. కేవలం బంతిని మాత్రమే చూసి ఆడటం అతని స్టైల్ అని, అవుట్ అవుతానేమో అనే భయం అతనికి చిన్నప్పటి నుంచి అస్సలు లేదని అతుల్ స్పష్టం చేశాడు. కేవలం టీ20 ఫార్మాట్‌లో మాత్రమే కాకుండా వైభవ్‌కు టెస్ట్ క్రికెట్‌లో కూడా మంచి పట్టు ఉందని కోచ్ అతుల్ గుర్తు చేశాడు. అండర్ 19 స్థాయిలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు టెస్ట్? ఫార్మాట్‌లో అతను సెంచరీ సాధించి తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. అతని బేసిక్స్ చాలా బలంగా ఉన్నాయని, సరైన అవకాశాలు ఇస్తూ కరెక్ట్ గైడెన్స్ ఇస్తే భవిష్యత్తులో టెస్ట్ క్రికెట్‌లో కూడా అతను అద్భుతాలు చేస్తాడని అతుల్ ధీమా వ్యక్తం చేశాడు. చిన్న వయసు నుంచే భారీ ఇన్నింగ్స్‌లు ఆడటం అతనికి అలవాటుగా మారిపోయిందని ప్రశంసించాడు. ఇక వైభవ్ మరో కోచ్ మనీశ్ ఓజా కూడా తన శిష్యుడి ఆట తీరుపై ఎంతో సంతోషంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో ఈ స్థాయి బ్యాటింగ్ ఊరికే రాదని, దీని వెనుక ఏళ్ల తరబడి శ్రమ, క్రమశిక్షణ దాగి ఉన్నాయని మనీశ్ అన్నాడు. గత సీజన్‌లో దిగ్గజ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో ఆడిన వైభవ్, ఇప్పుడు కుమార సంగక్కర లాంటి లెజెండ్ మార్గదర్శకత్వంలో రాటుదేలుతున్నాడు. అండర్ 19 వరల్డ్ కప్ సమయంలో భారీ ఇన్నింగ్స్‌లను కొనసాగించలేకపోవడం అతని బలహీనతగా ఉండేది, కానీ ఇప్పుడు ఆ లోపాన్ని సరిదిద్దుకుని ఎంతో మెచ్యూరిటీతో ఆడుతున్నాడని మనీష్ వివరించాడు.ప్రస్తుతం ఆడుతున్న తీరు చూస్తుంటే జాతీయ జట్టు తరఫున ఆడేందుకు వైభవ్ పూర్తిగా సిద్ధమయ్యాడని అతని కోచ్‌లు ఇద్దరూ నమ్మకంగా చెబుతున్నారు. అతడిని వెంటనే టీమ్ఇండియా టీ20, వన్డే జట్లలోకి తీసుకోవాలని మనీశ్ ఓజా సెలెక్టర్లకు సూచిస్తున్నాడు. రానున్న వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కుర్రాళ్లను ఇప్పటి నుంచే సానపట్టాలని తెలిపారు. సచిన్ తెందూల్కర్‌కు కెరీర్ ఆరంభంలో ఎలాగైతే అవకాశాలు ఇచ్చారో, వైభవ్‌కు కూడా అలాగే ఛాన్స్ ఇస్తే అతడు టీమిండియాకు అతి పెద్ద మ్యాచ్ విన్నర్‌గా మారతాడని నమ్మకం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో ఒక్కో కాలంలో ఒక్కో స్టార్ ప్లేయర్ హవా నడిచింది. సచిన్ తెందూల్కర్ నుంచి మొదలైతే ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ వరకు తమదైన ముద్ర వేశారు. రాబోయే కాలం కచ్చితంగా వైభవ్ సూర్యవంశీదే అవుతుందని కోచ్ మనీశ్ జోస్యం చెబుతున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణించడం అతిపెద్ద సవాల్ అని, ఆ ఫార్మాట్‌లో సక్సెస్ కావాలంటే చాలా ఓపిక అవసరమని ఆయన గుర్తు చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు తగ్గట్టుగా కూడా త్వరలోనే తనను తాను మార్చుకుంటాడని నమ్మకంతో ప్రశంసలు కురిపించారు.

## ఈ ఏడాది ఐపీఎల్ఎంతో ప్రత్యేకం ..ఎలాగో తెలుసా ?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన, ప్రత్యేకమైన సీజన్‌గా నిలిచిపోయింది. గత 18 సీజన్లలో ఎన్నడూ చూడని విధంగా ఈ ఏడాది సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ముఖ్యంగా బౌలర్లకు చుక్కలు చూపిస్తూ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఒకే ఒక్క ఐపీఎల్ సీజన్‌లో అత్యధికంగా 27,450 పరుగులు సాధించి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించారు. టోర్నీ పొడవునా బౌండరీల వర్షం కురిసింది; ఇందులో అత్యధికంగా 2,332 ఫోర్లు, అలాగే నమ్మశక్యం కాని రీతిలో 1,426 సిక్సర్లు నమోదై అభిమానులను ఉర్రూతలూగించాయి. వ్యక్తిగత ప్రదర్శనల విషయానికొస్తే, ఈ ఒక్క సీజన్‌లోనే ఏకంగా 15 సెంచరీలు నమోదయ్యాయి. జట్ల స్కోర్ల పరంగా చూస్తే, టీమ్‌లు మునుపెన్నడూ లేని విధంగా ఏకంగా 65 సార్లు 200 ప్లస్ (200ం) పరుగుల భారీ స్కోర్లను బోర్డుపై ఉంచి ఈ సీజన్‌ను అత్యంత స్పెషల్‌గా మార్చేశాయి.

**ఛేజింగ్స్ లోనూ నయా రికార్డులు.. రన్ రేట్‌లో సరికొత్త శిఖరాలు!**

ఈ ఏడాది ఐపీఎల్ కేవలం భారీ స్కోర్లకే పరిమితం కాలేదు, అంతకంటే కఠినమైన రన్ ఛేజింగ్స్‌లోనూ అసాధ్యమైన వాటిని సుసాధ్యం చేసి చూపించింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికంగా 17 సార్లు 200 ప్లస్ పరుగుల భారీ లక్ష్యాలను జట్లు విజయవంతంగా ఛేదించి సరికొత్త రికార్డు సృష్టించాయి. ఈ టోర్నమెంట్‌లో ప్రతి వికెట్‌కు సగటున నమోదైన పరుగులు 31.26 గా ఉండగా, ఓవర్‌కు నమోదైన సగటు పరుగులు రికార్డు స్థాయిలో 9.88 గా నమోదైంది. బౌలింగ్ విభాగాన్ని మినహాయించి, బ్యాటింగ్, పరుగుల వేగం, బౌండరీలు, భారీ భాగస్వామ్యాలు ఇలా అన్ని విభాగాల్లోనూ ఐపీఎల్ చరిత్రలోనే ఈ 19వ సీజన్ అగ్రస్థానంలో నిలవడం విశేషం. ప్రపంచ క్రికెట్‌లో ఇంతటి హై-స్కోరింగ్ ఎంటర్టైన్మెంట్‌ను అందించిన సీజన్ మరొకటి లేదని విశ్లేషకులు కొనియాడుతున్నారు.

## కప్ గెలిచిన తర్వాత కోహ్లీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్-19 ఫైనల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చారిత్రాత్మక విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ తుది సమరంలో 42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 75 పరుగులు చేసి జట్టుకు బ్యాక్-టు-బ్యాక్ టైటిల్‌ను అందించిన విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత సీజన్లతో పోలిస్తే ఈసారి తనపై ఎలాంటి ఒత్తిడి లేదని కోహ్లీ స్పష్టం చేశారు. ప్రతి మ్యాచ్‌లోనూ జట్టును గెలిపించే బాధ్యతను తనొక్కడే మోయాల్సిన అవసరం లేకుండా, ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ఎదుర్కొని నిలబడే అద్భుతమైన యువ ఆటగాళ్లు, సీనియర్ల కలయికతో కూడిన బలమైన టీమ్ ఈసారి దొరకడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కొనియాడారు. మైదానంలోకి అడుగుపెట్టినప్పుడే ఎంతో ప్రశాంతంగా ఉన్నానని, రన్ చేజింగ్‌లో ఏం చేయాలో స్పష్టమైన ప్రణాళికతో ఆడానని కింగ్ కోహ్లీ పేర్కొన్నారు. ఐపీఎల్ ట్రోఫీని వరుసగా రెండోసారి ముద్దాడిన ఆనందంలో ఆర్సీబీ క్యాంప్‌లో సంబరాలు అంబరాన్ని తాకాయి. మ్యాచ్ ముగిసిన అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌తో పాటు మైదానంలో విరాట్ కోహ్లీ తనదైన శైలిలో క్రేజీ డ్యాన్స్ స్టెప్పులతో రచ్చ చేశారు. యువ ఆటగాళ్లతో కలిసి విరాట్ చేసిన ఈ విక్టరీ డ్యాన్స్‌కు సంబంధించిన ఒక స్పెషల్ వీడియోను ఆర్సీబీ యాజమాన్యం తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలలో పంచుకుంది. 'కింగ్ ఇన్ హిస్ ఎలిమెంట్' అంటూ షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట విపరీతంగా ట్రెండ్ అవుతోంది. మైదానంలో పరుగుల వరద పారించడమే కాకుండా, సెలబ్రేషన్స్‌లోనూ తనదైన జోష్‌తో అభిమానులను ఉర్రూతలూగించడం కేవలం విరాట్‌కే సాధ్యమంటూ ఫ్యాన్స్ సామాజిక మాధ్యమాల్లో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## గుజరాత్ ఆటగాళ్లకు తప్పిన పెను ప్రమాదం



ఐపీఎల్-19 ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత గుజరాత్ టైటాన్స్ జట్టు ఆటగాళ్లకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నరేంద్ర మోదీ స్టేడియం నుండి ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బందితో కలిసి హోటల్‌కు బయలుదేరిన గుజరాత్ టైటాన్స్ అధికారిక బస్సులో అకస్మాత్తుగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బస్సు ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఇంజిన్ భాగం నుండి మంటలు చెలరేగి, క్షణాల వ్యవధిలోనే బస్సు మొత్తాన్ని దట్టమైన పొగలు కమ్మేసాయి. బస్సులో ఒక్కసారిగా పొగలు రావడాన్ని గమనించిన భద్రతా సిబ్బంది మరియు డ్రైవర్ అత్యంత అప్రమత్తతతో వ్యవహరించారు. వాహనాన్ని వెంటనే రోడ్డు పక్కన నిలిపివేసి, ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారాల ద్వారా ఆటగాళ్లందరినీ ఏ విధమైన గాయాలు కాకుండా అత్యంత సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. దీనితో క్రికెటర్లు, ఫ్యాన్స్ అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**రోడ్డుపైనే గంటపాటు నిలిచిన క్రికెటర్లు.. షార్ట్ సర్క్యూటే కారణమా?**

మంటలు భారీగా వ్యాపించడంతో గుజరాత్ ఆటగాళ్లు, సిబ్బంది ప్రత్యామ్నాయ వాహనాలు వచ్చే వరకు దాదాపు గంటకు పైగా రోడ్డుపైనే వేచి ఉండాల్సి వచ్చింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. బస్సులోని ఎయిర్ కండిషనర్ వైరింగ్‌లో చోటుచేసుకున్న సాంకేతిక లోపం లేదా షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఫైనల్ మ్యాచ్‌లో రన్నరప్‌గా నిలిచిన నిరాశలో ఉన్న ఆటగాళ్లకు ఈ ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ అగ్నిప్రమాదంపై బీసీసీఐ మరియు స్థానిక పోలీసులు ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించారు; బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను, సెక్యూరిటీ ప్రోటోకాల్స్‌ను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఆ ఒక్క క్యాచ్‌తో మారిన మ్యాచ్ తలరాత!

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించి ట్రోఫీ గెలిచినప్పటికీ.. మ్యాచ్ ముగింపు దశలో విరాట్ కోహ్లీ శుభ్‌మన్ గిల్ మధ్య చోటుచేసుకున్న హై-వోల్టేజ్ డ్రామా హైలైట్‌గా నిలిచింది. మైదానంలో టీమిండియా సీనియర్, జూనియర్ స్టార్ల మధ్య జరిగిన ఈ 'క్యాచ్' యుద్ధం క్రికెట్ ప్రపంచాన్ని ఒక్కసారిగా షేక్ చేసింది.

గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన రసవత్తర ఫైనల్ పోరులో ఆర్సీబీ ఇన్నింగ్స్ 16వ ఓవర్ వేళ ఈ ఘటన జరిగింది. గుజరాత్ బౌలర్ అర్షద్ ఖాన్ వేసిన ఆఖరి బంతిని విరాట్ కోహ్లీ గాల్లోకి లేపాడు. మిడ్-ఆఫ్ దిశగా పరిగెత్తుకుంటూ వచ్చిన గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతంగా ముందుకు డైవ్ చేస్తూ ఆ క్యాచ్‌ను అందుకున్నాడు. ఆన్-ఫీల్డ్ అంపైర్లు వెంటనే దానిని అవుట్‌గా ప్రకటించడంతో గుజరాత్ క్యాంప్ సంబరాల్లో మునిగిపోగా, కోహ్లీ నిరాశగా వెనుతిరిగాడు.

**అంపైర్‌ను నిలదీసిన కింగ్ కోహ్లీ**

పెవిలియన్ వైపు కొద్ది దూరం నడిచిన కోహ్లీ, గిల్ పట్టిన క్యాచ్‌పై అనుమానంతో వెనక్కి తిరిగాడు. బంతి డైవ్ చేసే క్రమంలో నేలకు తాకినట్లు భావించిన విరాట్.. వెంటనే ఆన్-ఫీల్డ్ అంపైర్ నితిన్ మీనన్ వద్దకు వెళ్లి, థర్డ్ అంపైర్ (ఎం అంపైర్)



రివ్యూ కోరాలని తీవ్రంగా డిమాండ్ చేశాడు. కోహ్లీ గట్టిగా నిలదీయడంతో అంపైర్లు ఆ నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు బదిలీ చేయక తప్పలేదు.

**బిగ్‌స్క్రీన్‌పై 'నాట్ అవుట్'.. మైదానంలో వాగ్వాదం**

టీవీ రీప్లేలో విభిన్న కోణాల నుంచి ఆ క్యాచ్‌ను థర్డ్ అంపైర్ చాలా నిమిషాల పాటు క్షుణ్ణంగా పరిశీలించారు. గిల్ వేళ్లు బంతి కింద ఉన్నాయా లేదా బంతి ముందే నేలకు తాకిందా అనే కోణంలో సుదీర్ఘ తనిఖీ జరిగింది. చివరకు బంతి భూమిని తాకినట్లు స్పష్టమవ్వడంతో స్క్రీన్‌పై 'నాట్ అవుట్' అని ప్రకటించారు. ఈ నిర్ణయంతో కోహ్లీ గాల్లోకి చేతులు ఊపుతూ సంబరం చేసుకోగా.. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. తన వేళ్లు బంతి కిందనే ఉన్నాయని, అది క్లీన్ క్యాచ్ అని విరాట్ కోహ్లీతో గిల్ నేరుగా మైదానంలోనే వాదనకు దిగాడు. ఇద్దరు అగ్రశ్రేణి భారత ఆటగాళు ,, ఐపీఎల్ ఫైనల్ వంటి ప్రతిష్టాత్మక వేదికపై ఇలా సుదీర్ఘంగా వాదించుకోవడం స్టేడియంలోని అభిమానులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999